PMR BUILDING PLANNER
House Planning, Building permission, HMDA & DTCP Layout Permission Estimation, Home Loans, Valuations, Construction Drawings
P. Rajesh - 9866334557, 9100900931
polagonirajeshgoud@gmail.com Ragannaguda Bus stop, Near Jawid Habib

నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784.

ప్రచురణ, హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 09 ఎడిటర్ : పాలగోని రాజేష్ పేజిలు : 8, వెల రూ. 4, /- మంగళవారం - 10 - జూన్ - 2025

## అదానీ వార్షిక వేతనం
# రూ.10.41 కోట్లు..
### సొంత ఎగ్జిక్యూటివ్‌ల కంటే తక్కువ!



దేశంలోని తోటి పారిశ్రామికవేత్తలు, తన గ్రూప్ కంపెనీల్లో పని చేస్తున్న కొంత మంది ఎగ్జిక్యూటివ్‌ల కంటే తక్కువ కావడం గమనార్హం 2లో

## ట్రంప్ గద్దె దిగడమా, నాన్సెన్స్!

మస్క్ జోస్యాన్ని ఖండించిన వాన్స్

డెమొక్రాట్లకు మద్దతిస్తే ఖబడ్దార్: ట్రంప్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ వివాదంపై మిగతా 2లో

## అధ్యక్ష అభ్యర్థిపై కాల్పులు.. కొలంబియాలో ఉద్రిక్తత

అమెరికాలోని కొలంబియాలో దారుణం చోటుచేసుకుంది. కొలంబియన్ మితవాద ప్రతిపక్ష సెనేటర్, వచ్చే ఏడాది జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దిగిన అభ్యర్థి మిగ్యుల్ ఉరిబ్ టర్బే(39)పై కాల్పులు జరిగాయి.



బొగోటా: అమెరికాలోని కొలంబియాలో దారుణం చోటుచేసుకుంది. మిగతా 2లో

## 'ఆ పిచ్చోడితో నేను మాట్లాడను'

డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ ఒకరు రాజకీయ వేత్త. మరొకరు వ్యాపార వేత్త. నిన్నమొన్నటి వరకు వాళ్లిద్దరూ ఆప్తమిత్రులు.



వాషింగ్టన్: డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ ఒకరు రాజకీయ వేత్త. మరొకరు వ్యాపార వేత్త. నిన్నమొన్నటి వరకు వాళ్లిద్దరూ మిగతా 2లో

## మీ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తి వల్లే తెలంగాణకు ఈ దుస్థితి'




- కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెబుతున్నారని.. ఆ బ్యారేజీ ఐదేళ్లలో కేవలం 162 టీఎంసీలే ఎత్తిపోశారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.
- కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత టి.హరీశ్‌రావు అవాస్తవిక ప్రచారంపై స్పందించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెబుతున్నారని.. ఆ బ్యారేజీ ఐదేళ్లలో కేవలం 162 టీఎంసీలే మిగతా 2లో

## మీలా ప్రిపేర్ కాకుండా వచ్చే
# అలవాటు మాకు లేదు

కాళేశ్వరంపై వాస్తవాలు వివరించినా ఆయన అబద్ధాలు ఆపట్లేదని ఆగ్రహం

కమీషన్ల కోసం కాంగ్రెస్ తొలుత టెయిల్ వర్క్స్ చేపట్టి హెడ్ వర్క్స్ వదిలేసిందని ధ్వజం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు.

హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు.

దుష్ప్రచారాన్ని ఆధారాలతో సహా నిరూపించామని అన్నారు. అయినా ఉత్తమ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని హరీష్ రావు విమర్శించారు.

మీలా ప్రిపేర్ కాకుండా వచ్చే అలవాటు మాకు లేదని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.



ప్రజెంటేషన్‌లో అన్ని వాస్తవాలు చెప్పామని అన్నారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం మీ అలవాటు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. దుష్ప్రచారాన్ని ఆధారాలతో మిగతా 2లో

## మాగంటిని చూసి.. కన్నీరు పెట్టిన కేసీఆర్



- జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యం కారణంగా కన్నుమూశారు.
- ఈ నేపథ్యంలో మాగంటి మృతదేహానికి నివాళి అర్పించేందుకు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెళ్లారు. మిగతా 2లో

## మా ఓటమికి అమరావతి కూడా ఒక కారణమే



- రాజధాని అంశంపై తమ పార్టీ అధినేత జగన్‌తో చర్చిస్తామన్న మాజీ మంత్రి జోగి రమేశ్
- జగన్మోహనరెడ్డి నేతృత్వంలో అమరావతి అద్భుతంగా అభివృద్ధి జరుగుతుందన్న జోగి రమేశ్
- రమేశ్ వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్

వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమికి అమరావతి కూడా మిగతా 2లో

## "వేశ్యలు" అంటూ చేసిన ఈ వ్యాఖ్యలను
# ఉపేక్షించే పరిస్థితే లేదు

### విషం చిమ్మడంలో గట్టు దాటారు
### నీచ సంస్కృతికి చెక్ పెడతాం
### నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుంది'

రాజధాని మహిళలపై సాక్షి టీవీలో జర్నలిస్ట్ కృష్ణంరాజు వివాదాస్పద వ్యాఖ్యలు

జర్నలిస్ట్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం, ఖండన

స్త్రీ జాతిని అవమానిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేసిన సీఎం

మాజీ సీఎం జగన్ తీరుపై చంద్రబాబు అసంతృప్తి, విచారం

మహిళల మనోభావాలు దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు క్షమించరాని నేరం

మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని నీచంగా మాట్లాడారు

రాజధానిపై విషం చిమ్మడంలో గట్టు దాటారు: చంద్రబాబు

రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి సాక్షి టీవీ ఛానల్ లో కృష్ణంరాజు అనే జర్నలిస్ట్ తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజధాని గురించి, అక్కడి మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మిగతా 2లో



## రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు'



- రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
- ఈ రాయచోటి-వేంపల్లి రోడ్డు(ఎన్ హెచ్ 440), కడప, రాయచోటి రోడ్డు(ఎన్ హెచ్ 40) వరకు రెండు వరుసల లింక్ రోడ్డు అభివృద్ధి చేయుటకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.
- ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రాయచోటి-వేంపల్లి రోడ్డు(ఎన్ హెచ్ 440), కడప, రాయచోటి రోడ్డు మిగతా 2లో

## రాజధానిపై కుట్రలు చేసేవారిపై
# కఠిన చర్యలు తప్పవు

### జర్నలిస్టు ముసుగులో వ్యాఖ్యలు చేశారు

మాకు సంబంధంలేదని ఆ చానెల్ తప్పించుకోలేదు

ఖండించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

జర్నలిస్టు ముసుగులో వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం

ఆ వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర దాగి ఉందని ఆరోపణ

మహిళలను, బౌద్ధ వారసత్వాన్ని అవమానించడం దారుణమన్న జనసేనాని



అమరావతి: రాజధాని అమరావతి మహిళలపై కృష్ణంరాజు వ్యాఖ్యలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఖండించారు. "అమరావతిపై వ్యాఖ్యలతో మహిళలను అవమానించారు. అమరావతిలో విలసిల్లిన బౌద్ధాన్ని అవహేళన చేశారు. ఆ ప్రాంత చారిత్రక, మిగతా 2లో

## రాష్ట్రంలో మహిళలు,
# బాలికలకు భద్రత కరువు

### వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపాటు

శాంతిభద్రతల నిర్వహణలో సీఎం ఘోరంగా విఫలం

రెడ్‌బుక్ రాజ్యాంగం, డైవర్షన్ పాలిటిక్స్‌పై మాత్రమే దృష్టి

కేసుల దర్యాప్తు మీద, నేరాల అదుపు మీద బాధ్యతే లేదు

తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా తన్మయిని కాపాడలేకపోయారు



అమరావతి: చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలు, బాలికలకు రక్షణ లేకుండా పోయిందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

## తప్పించుకోకుండా నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి



నిజమైన కులగణన అనుమానమే

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

మరోసారి నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మరోసారి నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

మిగతా 2లో

# ట్రంప్ గద్దె దిగడమా, నాన్సెన్స్!

ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పందించారు. అధ్యక్షునితో తలపడటం ద్వారా ఆయన పెద్ద తప్పిదం చేస్తున్నారన్నారు. ఎప్‌స్టీన్ లైంగిక కుంభకోణంతో ట్రంప్‌కు సంబంధముందని, ఆయన గద్దె దిగి వాన్స్ అధ్యక్షుడు కావడం ఖాయమని మస్క్ పేర్కొనడం తెలిసిందే. ఆ వ్యాఖ్యలను 'నాన్సెన్స్'అంటూ వాన్స్ శుక్రవారం కొట్టిపారేశారు. అధ్యక్షునిగా ట్రంప్ అద్భుతంగా పని చేస్తున్నారన్నారు. ఆయనపై మస్క్ ఆరోపణలను ఖండించారు. "ఇలాంటి గొడవలు అందరి విషయంలోనూ జరుగుతుంటాయి. అందులోనూ మస్క్ చాలా ఎమోషనల్. కాస్త నెమ్మదించారంటే అంతా సర్దుకుంటుంది. కొంతకాలానికి ఆయనే మా వద్దకు తిరిగొస్తారు"అని అభిప్రాయపడ్డారు.

## అధ్యక్ష అభ్యర్థిపై కాల్పులు.. కొలంబియాలో ఉద్రిక్తత

కొలంబియన్ మితవాద ప్రతిపక్ష సెనేటర్, వచ్చే ఏడాది జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దిగిన అభ్యర్థి మిగ్యుల్ ఉరిబ్ టర్బే(39)పై కాల్పులు జరిగాయి. బొగోటాలో జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రసంగిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రస్తుతం ఆయన ఇంటెన్సివ్ కేర్‌లో చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మిగ్యుల్ ఉరిబ్ టర్బే జనం మధ్య ప్రసంగిస్తుండగా, ఆయనపై కాల్పులు జరిగినట్లు వీడియోలో కనిపిస్తోంది. కొంతమంది అతనిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యాలు కూడా ఈ వీడియోలో ఉన్నాయి. కాల్పులకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అటార్నీ జనరల్ లూజ్ అడ్రియానా కామార్గో కారకోల్ మీడియాతో మాట్లాడుతూ మిగ్యుల్ ఉరిబ్ టర్బే ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్‌లో ఉన్నారని తెలిపారు.

# 'ఆ పిచ్చోడితో నేను మాట్లాడను'

ఆప్తమిత్రులు. కానీ ఇప్పుడు బద్ధ శత్రువులు. ట్రంప్ ఏ ముహూర్తాన బిగ్ బ్యూటిఫుల్ బిల్ తెచ్చారో నాటి నుంచి వాళ్లిద్దరి మధ్య సఖ్యత దెబ్బ తింది. ఒకరంటే ఒకరికి పడటం లేదు. ఆ పిచ్చోడితో నేను మాట్లాడేంది అని ట్రంప్ అంటుంటే.. జెఫ్రీ ఎప్సిటీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరు కూడా ఉందంటూ మస్క్ బాంబు పేల్చారు. సంబంధిత ఆధారాల్ని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కొద్ది సేపటికే ఆ ట్వీట్‌ను డిలీట్ చేశారు. ఈ క్రమంలో ట్రంప్‌తో మస్క్ రాజీకి సిద్ధమయ్యారనే ప్రచారం జోరందుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఢీ అంటే ఢీ అంటున్న టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ వెనక్కి తగ్గారా? ట్రంప్‌తో రాజీకి రెడీ అయ్యారా?. అంటే అవుననే అనిపిస్తున్నాయి మస్క్ చర్యలు.జెఫ్రీ ఎప్సిటీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేసిన ఫైల్స్‌ను మస్క్ డిలీట్ చేశారు.

## మా ఓటమికి అమరావతి కూడా ఒక కారణమే

ఒక కారణంగా ఆయన పేర్కొన్నారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణాలను విశ్లేషించారు. ఈ క్రమంలో జోగి రమేశ్ రాజధాని విషయంలో తమ పార్టీ స్టాండ్‌కు భిన్నంగా వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. దీంతో జోగి రమేశ్ వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ప్రజాభిప్రాయానికి అనుగుణంగా రాజధాని విషయంలో తమ పార్టీ పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడిన జోగి రమేశ్.. ఈ విషయంపై తమ పార్టీ అధినేతతోనూ చర్చిస్తామని అన్నారు. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతోనే మూడు రాజధానులను తీసుకువచ్చారని చెప్పారు. కానీ అది రాష్ట్ర ప్రజలకు నచ్చలేదని అన్నారు. తమ పార్టీ ఓటమికి అమరావతి అంశం కూడా ఒక కారణంగా ఆయన పేర్కొన్నారు.తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అమరావతిని అద్భుతంగా అభివృద్ధి చేస్తారని జోగి రమేశ్ చెప్పుకొచ్చారు. తమ పార్టీ నాయకుడు జగన్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాము కట్టుబడి ఉంటామన్నారు. తాము చెప్పినట్లుగా చంద్రబాబు కూడా విశాఖ ఆర్థిక రాజధాని అంటున్నారని గుర్తు చేశారు. తాము ఆశించినట్లే ఇప్పుడు విశాఖను ఒక రాజధానిగా కూటమి ప్రభుత్వం చేసిందన్నారు.అక్కడ కూడా పెట్టుబడులు వచ్చి అభివృద్ధి చేయాలన్నదే తమ పార్టీ ఉద్దేశంగా పేర్కొన్నారు. ఇదే విషయాన్ని జగన్ చాలా సార్లు చెప్పారన్నారు. అభివృద్ధి అనేది ఒకే చోట కేంద్రీకృతం కావొద్దనేదే జగన్ ఉద్దేశమని, అన్ని ప్రాంతాలకు న్యాయం చేయాలని జగన్ చూశారని జోగి రమేశ్ అన్నారు. ప్రస్తుతం జోగి రమేశ్ వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు'

(ఎన్ హెచ్ 40) వరకు రెండు వరుసల లింక్ రోడ్డు అభివృద్ధి చేయుటకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.ఇందులో భాగంగా రాయచోటి నియోజకవర్గ పరిధిలోని రాయచోటి-వేంపల్లి రోడ్డు (ఎన్ హెచ్ 440), కడప, రాయచోటి రోడ్డు (ఎన్ హెచ్ 40) వరకు రెండు వరుసల లింకు రోడ్డను రూ.11.07 కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కృషితో రాబోయే రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని రోడ్లన్నీ మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. వేంపల్లి రాయచోటి మధ్య ఆగిపోయిన రోడ్డు పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లాంటివి. సీఎం చంద్రబాబు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లి రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.గత ఏప్రిల్, మే నెలలో అధికంగా ఉన్న నీటి సమస్యలు పరిష్కరించేందుకు రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నూతన బోర్లు వేసి తాగు నీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రాధాన్యత క్రమంలో పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారతదేశంలో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత నితిన్ గట్కరి గారి నేతృత్వంలోన నేషనల్ హైవే రోడ్లకు ఒక మహర్దశ వచ్చిందన్నారు. గువ్వల చెరువు ఘాట్ నందు టన్నెల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించి గువ్వల చెరువు ఘాట్ రోడ్డు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## తప్పించుకోకుండా నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి

ఈసీ అధికారుల మనో ధైరాన్ని దెబ్బతీసే రీతిలో రాహుల్ మాట్లాడారని.. ఇది సరైన పద్ధతి కాదని ఈసీ వివరణ ఇచ్చింది. మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించి అన్ని వివరాలు ఈసీ వెబ్‌సైట్‌లో ఉన్నట్టు వెల్లడించింది.ఆరోపణలపై ఇప్పటికే క్లారిటీ ఇచ్చినప్పటికి మళ్లీ అవే ఆరోపణలు చేయడం తగదని ఈసీ వ్యాఖ్యానించింది. తాజాగా ఈసీ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఎన్నికల కమిషన్ ఒక రాజ్యాంగ సంస్థ.లేఖలను బహిర్గతం చేయడం సరైంది కాదు. తప్పించుకోకుండా నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి. మహారాష్ట్రతో సహా అన్ని రాష్ట్రాలకు చెందిన ఓటరు జాబితాలను ప్రచురించాలి. మహారాష్ట్ర పోలింగ్ బూత్‌ల సీసీఫుటేజ్ విడుదల చేయాలి. నిజం చెబితే ఈసీపై విశ్వసనీయత పెరుగుతుంది అని రాహుల్ ఎక్స్‌లో పేర్కొన్నారు.కేంద్రం చేపట్టే కులగణన సర్వేపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అనుమానం వ్యక్తం చేశారు.

# మాగంటిని చూసి.. కన్నీరు పెట్టిన కేసీఆర్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యం కారణంగా కన్నుమూశారు. ఈ నేపథ్యంలో మాగంటి మృతదేహానికి నివాళి అర్పించేందుకు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా కేసీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. కాసేపటి క్రితమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. మాగంటి గోపీనాథ్ ఇంటికి చేరుకున్నారు. అనంతరం, మాగంటి భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. ఈ క్రమంలో కేసీఆర్ భావోద్వేగానికి గురైన పెద్దాయన కన్నీరు పెట్టుకున్నారు. మాగంటి మృతదేహాన్ని చూసి ఆవేదన చెందారు. అనంతరం, మాగంటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాగంటి కుమారుడిని అప్యాయంగా దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ సీనియర్ నేత , జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల.. ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ.. సంతాపం ప్రకటించారు. మాగంటి మరణం పార్టీకి తీరనిలోటు అని అన్నారు. ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయనేతగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని కేసీఆర్.. మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

## మీ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తి వల్లే తెలంగాణకు ఈ దుస్థితి'

ఎత్తిపోశారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత టి.హరీశ్‌రావు అవాస్తవిక ప్రచారంపై స్పందించారు. 2019లో బ్యారేజీ నిర్మాణం పూర్తయిందని.. 2019-20లో 61 టీఎంసీలు, 2020-21లో 31.82 టీఎంసీలు, 2021-22లో 33 టీఎంసీలు, 2022-23లో 25.97 టీఎంసీలు, 2023-24లో 8.93 టీఎంసీల నీరు కలిపి 162 టీఎంసీలు మేడిగడ్డ నుంచి ఎత్తిపోశారని ఉత్తమ్ తెలిపారు. ఇందులో మళ్లీ వరదలు రాగానే సముద్రంలోకి వదిలిన నీరు 63 టీఎంసీలని, ఐదేళ్లలో 99 టీఎంసీలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. 2022 జూలైలో వరదలకు సిరిపురం (అన్నారం) పంప్‌హౌస్ నీట మునిగిందని, అదే సంవత్సరం కన్నెపల్లి (మేడిగడ్డ) పంప్ హౌస్ బ్రెస్ట్ వాల్ కూలిందని, పంప్‌హౌస్‌లోని మోటార్లన్నీ దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఆ సంవత్సరం 25 టీఎంసీలే ఎత్తిపోశారని, 2023 అక్టోబరు 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని పేర్కొన్నారు.ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, కమీషన్ల కక్కుర్తితో తెలంగాణకు శాశ్వత ఆర్థిక నష్టం జరిగిందని, రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ప్రతిపాదించింది బీఆర్ఎస్ హయాంలోనే అని, నిర్మాణం బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని, మేడిగడ్డ కుంగింది కూడా బీఆర్ఎస్ హయాంలోనే అని తెలిపారు. ఫరక్కా బ్యారేజీని నీటి మళ్లింపు కోసం కడితే.. కాళేశ్వరం బ్యారేజీలు నిధుల మళ్లింపు కోసం నిర్మించారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ అవినీతికి కాళేశ్వరం బ్యారేజీలే ప్రత్యక్ష సాక్ష్యమని తెలిపారు. కాళేశ్వరం బ్యారేజీ వైఫల్యానికి ప్రధాన కారకులు కేసీఆర్, హరీశ్‌రావులే అని తెలిపారు.తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి దాకా నీటిని గ్రావిటీతో తరలించడానికి 100 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్ నిర్మాణం జరిగిందని, తుమ్మిడిహెట్టి బ్యారేజీ కడితే 100 కిలోమీటర్ల దాకా గ్రావిటీతో నీళ్లు వచ్చేవి అని ఉత్తమ్ తెలిపారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కాదని.. తిప్పిపోతల పథకమని విమర్శించారు. ఐదేళ్లలో 162 టీఎంసీల నీటిని ఎత్తిపోసి.. 62 టీఎంసీలను తిరిగి సముద్రంలోకి వదిలేయడానికి కట్టిన పథకమని పేర్కొన్నారు. శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి, లోయర్ మానేరు, అప్పర్ మానేరు, సింగూరు రిజర్వాయర్లు బీఆర్ఎస్ హయాంలో కట్టలేదని.. ఆ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కింద రూ.6,156 కోట్లను వెచ్చించడం జరిగిందని, 2016 నాటికి రూ.11,679 కోట్లను వెచ్చించారని తెలిపారు.తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని ఏ రోజు కూడా సీడబ్ల్యూసీ చెప్పలేదని.. అది పచ్చి అబద్ధమని ఉత్తమ్ స్పష్టం చేశారు.

# "వేశ్యలు" అంటూ చేసిన ఈ వ్యాఖ్యలను ఉపేక్షించే పరిస్థితే లేదు

'వేశ్యలు' అంటూ చేసిన దారుణమైన వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ, మీడియా ముసుగులో సాగుతున్న ఇలాంటి వికృత చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు."తన సొంత మీడియా చానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరం. ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది. స్త్రీమూర్తులను ఆరాధించే సమాజం మనది. ఇది మన సంప్రదాయం. మన భారతీయ జీవన విధానం. ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికి వస్తే ఆడబిడ్డను, అమ్మను ఎంతో ఆదరణతో చూస్తాం. అలాంటి మన రాష్ట్రంలో రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. వాళ్లు ఎప్పుడూ అనుసరించే ఈ విష సంస్కృతిపై తిరుగుబాటుగా గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చినా వారి వైఖరిలో మార్పు రాలేదనేది సుస్పష్టం.రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టు దాటి మహిళల మనోభావాలను గాయపరచిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటాం. గత విధ్వంస ప్రభుత్వం పై రాజధాని మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని ఆ ప్రాంత మహిళలపై ఉద్దేశ్యపూర్వకంగా, నీచాతినీచంగా చేసిన ఈ వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజాన్నే అవమానించడం. మహిళలను గౌరవించే, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే కూటమి ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.మీడియా విశ్లేషణల పేరుతో రాజధాని అమరావతి మహిళలపై దారుణ వ్యాఖ్యలు చేయడాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టుదాటి ప్రవర్తించారని, మన తల్లులు, చెల్లెళ్లపై ఇలాంటి దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. 'ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది. రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. రాజధాని ప్రాంత మహిళల వ్యక్తిత్వాలను అవమానించేలా వేశ్యలు అంటూ చేసిన దారుణ వ్యాఖ్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదు. ఇటువంటి వికృత పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నా. తన సొంత మీడియా ద్వారా జరిగిన ఈ దారుణాన్ని మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరం. రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టుదాటి మహిళల మనోభావాలను గాయపరచినవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మహిళలను గౌరవించి, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే కూటమి ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుంది' అని చంద్రబాబు ట్వీట్ చేశారు.ఒక స్ఫూర్తిగా పనిచేసిందని కొనియాడారు. గౌలిగూడ గల్లీ నుంచి హర్యాణ గవర్నర్‌గా దత్తాత్రేయ ఎదిగారని అన్నారు. తన సుదీర్ఘ ప్రయాణంలో దత్తాత్రేయ ఎన్నో ఒడిదుడుకులు చూశారని తెలిపారు. ఏ రోజూ దత్తాత్రేయ ప్రజలతో సంబంధాలు కోల్పోలేదన్నారు. దత్తాత్రేయ, కిషన్ రెడ్డితో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వివరించారు. అలయ్ బలయ్‌తో రాజకీయలకు అతీతంగా కార్యక్రమం నిర్వహించే వారని తెలిపారు.పుస్తకావిష్కరణకు అన్ని పార్టీల నేతలు వచ్చారని, దత్తాత్రేయ బీజేపీ నేత అని.. పార్టీ కార్యక్రమం అనే భావన ఎవరికీ లేదని, ఒక మర్యాద కలిగిన రాజకీయ నాయకుడిగా చూస్తారని హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా రాజకీయాల్లోకి వచ్చే వారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ పుస్తకం చదవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆయనను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. జాతీయ స్థాయిలో వాజ్‌పేయికి ఉన్న గౌరవం.. రాష్ట్ర స్థాయిలో బండారు దత్తాత్రేయకు ఉందన్నారు. హైదరాబాద్‌లో నేతలు పీజేఆర్, బండారు దత్తాత్రేయ పేదల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఎవరికీ ఏ కష్టమొచ్చినా.. ఏదైనా అవసరం ఉన్నా.. జంటనగరాల్లో పేదలకు కష్టం వచ్చినపుడు గుర్తొచ్చేది వీరు ఇద్దరే అని కొనియాడారు. తాము తీసుకునే నిర్ణయాల్లో పీజేఆర్, దత్తాత్రేయ స్ఫూర్తి ఖచ్చితంగా ఉంటుందని అన్నారు. ఇటీవల ప్రధాని మోడీతో నీతి ఆయోగ్ కార్యక్రమంలో పాల్గొన్న విషయాన్ని గుర్తుకు చేశారు. మధ్యాహ్నం తినే సమయంలో ప్రధానితో ఈ విషయం మాట్లాడినట్లు చెప్పుకొచ్చారు. స్కూల్ మోడీ దగ్గర, కాలేజ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గర చదువుకున్నా.. ఇప్పుడు ఉద్యోగం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దగ్గర చేస్తున్నానంటూ రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో బండారు దత్తాత్రేయ జీవిత చరిత్ర ఆధారంగా రాసిన ప్రజల కథే నా ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్రజల కథే నా ఆత్మకత పుస్తకావిష్కరణ జరిగింది. అనంతరం పుస్తక ప్రతులను అతిథులకు అందజేశారు.విద్యాసాగర్ రావు సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.ఇవాళ హైదరాబాదులో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది.

# మీలా ప్రిపేర్ కాకుండా వచ్చే అలవాటు మాకు లేదు

సహా నిరూపించామని అన్నారు. అయినా ఉత్తమ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని హరీష్ రావు విమర్శించారు. మీలా ప్రిపేర్ కాకుండా వచ్చే అలవాటు మాకు లేదని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రజెంటేషన్‌లో అన్ని వాస్తవాలు చెప్పామని అన్నారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం మీ అలవాటు. ఐదేళ్లలో మేడిగడ్డలో 162 ‌ఠీజ లే ఎత్తిపోశామంటున్నారు. కాళేశ్వరం పంప్‌హౌస్‌ల నుంచి ఎత్తిపోసిన నీటి గురించి కాంగ్రెస్ నేతలు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఇరిగేషన్ మంత్రి గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికైనా అబద్ధాల ప్రచారం మానుకోవాలని హరీష్ రావు హితవు పలికారు.అంతకుముందు మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెబుతున్నారని.. ఆ బ్యారేజీ ఐదేళ్లలో కేవలం 162 టీఎంసీలే ఎత్తిపోశారని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అవాస్తవిక ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. 2019లో బ్యారేజీ నిర్మాణం పూర్తయిందని.. 2019-20లో 61 టీఎంసీలు, 2020-21లో 31.82 టీఎంసీలు, 2021-22లో 33 టీఎంసీలు, 2022-23లో 25.97 టీఎంసీలు, 2023-24లో 8.93 టీఎంసీల నీరు కలిపి 162 టీఎంసీలు మేడిగడ్డ నుంచి ఎత్తిపోశారని ఉత్తమ్ తెలిపారు. ఇందులో మళ్లీ వరదలు రాగానే సముద్రంలోకి వదిలిన నీరు 63 టీఎంసీలని, ఐదేళ్లలో 99 టీఎంసీలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. 2022 జూలైలో వరదలకు సిరిపురం (అన్నారం) పంప్‌హౌస్ నీట మునిగిందని, అదే సంవత్సరం కన్నెపల్లి (మేడిగడ్డ) పంప్ హౌస్ బ్రెస్ట్ వాల్ కూలిందని, పంప్‌హౌస్‌లోని మోటార్లన్నీ దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఆ సంవత్సరం 25 టీఎంసీలే ఎత్తిపోశారని, 2023 అక్టోబరు 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని పేర్కొన్నారు.కాళేశ్వరంపై వాస్తవాలు వివరించినా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అబద్ధాల ప్రవాహాన్ని ఆపడం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై స్పందిస్తూ మంత్రి ఉత్తమ్ చేసిన విమర్శలను హరీశ్‌రావు ఖండించారు. 'ఐదేళ్లలో మేడిగడ్డలో ఎత్తిపోసిన నీళ్లు 162 టీఎంసీలు మాత్రమేనని చెబుతున్న ఉత్తమ్.. కాళేశ్వరంలో భాగమైన ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరుకు లిఫ్ట్ చేసిన నీటి వివరాలు చెప్పడం లేదని ఆక్షేపించారు. లక్ష్మీ, సరస్వతి, పార్వతి, నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల నుంచి ఎత్తిపోసిన నీళ్ల వివరాలు దాచిపెడుతున్నారని విమర్శించారు.కాళేశ్వరం కట్టిన మూడేళ్లలోనే మేడిగడ్డ నుంచి 162.41 టీఎంసీలు, అన్నారం నుంచి 172.86 టీఎంసీలు, సుందిళ్ల నుంచి 172.12 టీఎంసీలు, నంది మేడారం పంప్‌హౌస్ నుంచి 181.70 టీఎంసీలు, గాయత్రి పంప్‌హౌస్ నుంచి 179.41 టీఎంసీల గోదావరి జలాలను కాళేశ్వరం ప్రాజెక్టులోకి ఎత్తిపోశామన్నారు. మంత్రికి తెలియకుంటే ఇంజనీర్లను అడిగి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఏ ప్రాజెక్టు నిర్మించినా తొలి దశలోనే పూర్తి ఆయకట్టుకు నీరు అందించడం సాధ్యపడదనే విషయంతోపాటు కాల్వలు తవ్వుతున్నకొద్దీ నీరు అందే ఆయకట్టు పెరుగుతుందనే విషయాన్ని మంత్రి తెలుసుకోవాలన్నారు.

ఎస్సారెస్పీ, నాగార్జున సాగర్, కల్వకుర్తి దేవాదుల సహా ఏ ప్రాజెక్టులో అయినా మొదట హెడ్ వర్క్స్ పూర్తి చేసి టెయిల్ వర్క్స్ తర్వాత పూర్తి చేస్తుంటారని.. కానీ కాంగ్రెస్ మాత్రం కమీషన్ల కోసం తోక పనులు ముందు మొదలుపెట్టి, హెడ్ వర్క్స్ వదిలి పెట్టిందని హరీశ్‌రావు విమర్శించారు. తలాతోక లేని మాటలు మానుకొని అబద్ధాల ప్రచారం మానాలని హితవు పలికారు.లంగాణ కల్పతరువు కాళేశ్వరం ప్రాజెక్టుపై కొంత కాలంగా కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బీఆర్ఎస్ తిప్పికొట్టింది. అబద్ధాలే ప్రాతిపదికగా కాంగ్రెస్ నేతలు పనిగట్టుకొని వ్యాప్తి చేస్తున్న అసత్యాలను, వేస్తున్న నిందలను బద్దలుకొట్టింది. తెలంగాణ జీవధార కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను, కుతంత్రాలను సాగునీటిశాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు తుత్తునియలు చేశారు. శనివారం తెలంగాణభవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీ సీనియర్ నేతలందరి ముందు హరీశ్‌రావు కాళేశ్వరంపై గంటన్నరపాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ఇచ్చారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ ఎందుకు కట్టారో, ఎందుకు రీడిజైన్ చేయాల్సివచ్చిందో గణాంకాలు, లేఖలు, జీవోలు సాక్ష్యంగా ఆయన సోదాహరణంగా వివరించారు. కాళేశ్వరం కూలిందని, అదిక పనికిరాదని, అవినీతి జరిగిందని అధికార పార్టీ నాయకులు చేస్తున్న విషప్రచారాన్ని ఎండగట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, వాస్తవాలను తెలంగాణ ప్రజానీకం ముందుంచారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ స్వయంగా మేడిగడ్డను ఎంపిక చేసిన విషయాన్ని ఆధారాలతో సహా వివరించారు.మహారాష్ట్ర అంగీకరించకపోవడం, నీటి లభ్యతలేదని సీడబ్ల్యూసీ తేల్చిచెప్పడం, వన్యప్రాణి సంరక్షణ సమస్యలు తలెత్తడం, రిజర్వాయర్ల సామర్థ్యం సరిపోదని తేలడం కారణాల దృష్ట్యా తుమ్మిడిహెట్టి నుంచి ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాల్సివచ్చిందని హరీశ్ అరటిపండు ఒలిచినట్టు చెప్పిన విషయం యావత్ తెలంగాణ ప్రజానీకానికి అర్థమైంది. ఒక్క సాగునీటి మంత్రి ఉత్తమ్ కుమార్‌కు తప్ప!

'రామాయణం అంతా విని రాముడికి సీత ఏమైతది' అన్నట్టు కాళేశ్వరం కథంతా విని కూడా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తుమ్మడిహెట్టి నుంచి ప్రాజెక్టు స్థలాన్ని ఎందుకు మార్చారంటూ పాతపాటే పాడటం విడ్డూరం!కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల జీవధార అని, రైతుల కల్పతరువు అని మాజీ మంత్రి హరీశ్‌రావు పునరుద్ఘాటించారు. మేడిగడ్డ బరాజ్‌లో 86 పిల్లర్లలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలినట్టుగా కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్డీఎస్ఏ నివేదికలో పేర్కొన్నట్టు బరాజ్‌కు మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు-వాస్తవాలు' అనే అంశంపై శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో హరీశ్ గంటన్నరపాటు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక ఎకరాకూ నీళ్లివ్వలేదని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాళేశ్వరంపై నిజానిజాలను ప్రజలకు వివరిద్దామని, ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచేందుకు ప్రజా ఉద్యమాలు చేద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కొట్లాడిన తాము తాటాకు చప్పుళ్లకు భయపడబోమని స్పష్టంచేశారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాజాప్తా హాజరవుతామని చెప్పారు.నాడు 50 టీఎంసీల సామర్థ్యంతో మల్లన్నసాగర్ రిజర్వాయర్ చేపడితే భూకంపాలు వస్తయని అనేకమంది రాజకీయం చేసింద్రు. కరెంటు చార్జీలు భారమని గగ్గోలు పెట్టింద్రు. కమిషన్లకు వెళ్లి మరీ ఫిర్యాదులు చేసింద్రు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టులో ఏపీ ప్రభుత్వం 150 టీఎంసీల సామర్థ్యంతో బొల్లంపల్లి రిజర్వాయర్ కడుతుంటే ఒక్కరూ మాట్లాడరు.

# రాజధానిపై కుట్రలు చేసేవారిపై కఠిన చర్యలు తప్పవు

ఆధ్యాత్మిక సంపదను విస్మరించవద్దు. రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన వారిలో 32 శాతం ఎస్సీ, ఎస్టీలు, 14శాతం బీసీలు ఉన్నారు. రాజధానిపై కుట్రలు చేసేవారిపై కఠిన చర్యలు తప్పవు. విశ్లేషకుడి ముసుగులో కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృతమైన కుట్ర ఉంది. ఇలాంటి కుట్రలను ప్రజలు, అధికార యంత్రాంగం లోతుగా విశ్లేషించాలి. రాజధానిని, అక్కడి మహిళలను అవమానించేందుకు కుటిల యత్నం" అని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్, పద్మవిభూషణ్ రామోజీరావు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళు లర్పించారు.ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ప్రజాపక్షం వహిస్తూ అక్షర సమరం సాగించి.. మీడియా రంగంలో మేరునగధీరుడిగా నిలిచారు రామోజీరావు. ఎన్నో ఒత్తిళ్లు, వేధింపులు ఎదురైనా ఎక్కడా తలొగ్గక..తను ఎంచుకున్న బాటలో ధైర్యంగా ముందడుగు వేశారు. రామోజీరావు అస్తమించి ఏడాది పూర్తయినా.. ఆయన అందించిన స్ఫూర్తి కొనసాగుతోంది. వారికి మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తున్నా"అని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ఒక టెలివిజన్ ఛానెల్‌లో విశ్లేషకుడి ముసుగులో ఒక వ్యక్తి చేసిన తీవ్ర వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు అమరావతి ప్రాంత మహిళలను, ఈ నేల చారిత్రక, ఆధ్యాత్మిక, బౌద్ధ వారసత్వాన్ని అవమానించేలా ఉన్నాయని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు."ఆ మాటలను ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలుగా చూడవద్దు. ఆ ఛానెల్ కూడా... ఆ వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు, అవి సదరు వ్యక్తి అభిప్రాయం, మాకు మహిళలంటే ఎంతో గౌరవం అంటూ తప్పించుకోలేదు. వాటిని ప్రసారం చేయడమే కాదు... చర్చ సందర్భంలో కనీసం ఖండించి, తప్పుబట్టలేదు. అంటే ఆ చర్చ వెనుక... నీచ భాషతో రాజధాని ప్రాంతాన్ని, అక్కడ నివసిస్తున్న మహిళలను, ఈ ప్రాంత చారిత్రక నేపథ్యాన్ని, విలసిల్లిన బౌద్ధాన్నీ అవమానించి అవహేళన చేయాలనే కుటిల యత్నం దాగి ఉందనే విషయాన్ని అందరూ గుర్తించాలి" అని స్పష్టం చేశారు.

ఆచార్య నాగార్జునుడు కాలంలో విలసిల్లిన బౌద్ధం

అమరావతిపై నీచ ప్రచారానికి దిగిన వ్యక్తులకు, ముఠాలకు కనీసం ఆ ప్రాంత చారిత్రక నేపథ్యం, ఆధ్యాత్మిక విశేషాలు కూడా తెలియవు అనిపిస్తోంది. మౌర్యులు, ఇక్ష్వాక రాజుల శాసనాలు లభ్యమయ్యాయి. కాకతీయులు ఈ ప్రాంతంలో శాసనాలు వేయించారు. బౌద్ధం విలసిల్లిన నేల అని చైనా యాత్రికుడు హ్యూయన్ త్సాంగ్ రచనలు చెబుతున్నాయి. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ప్రాంతమిది. మహాయాన బౌద్ధం ముఖ్య సంప్రదాయంగా ఆ ధర్మం విస్తరించింది. ఆ సంప్రదాయంతోపాటు ఇతర సంప్రదాయాలూ ఇక్కడ ఆదరణ పొందాయి. కాబట్టే ఈ ప్రాంతాన్ని బౌద్ధులు పవిత్రంగా భావిస్తారు. నాటి అమరావతి శిల్పకళారీతి.. బౌద్ధం విస్తరించిన శ్రీలంక, ఆగ్నేయాసియా దేశాల్లో అదరణ పొందింది. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన ఈ ప్రాంతంపై నీచ వ్యాఖ్యలు చేసే వ్యక్తులు- ఆ ధర్మాలను విశ్వసించేవారి గురించి ఎప్పుడైనా ఆలోచించారా?

కుల ముద్రలు వేశారు... మహిళలను అవమానిస్తున్నారు

రాజధానిపై గత పాలకుడు, ఆయన సహచరులు కుత్సితమైన వ్యాఖ్యలు చేస్తూ అమరావతి ప్రతిష్ఠను దిగజార్చాలని చూశారు. రాజధానిని శ్మశానంతో పోల్చారు. కుల ముద్ర వేశారు. భూములు ఇచ్చిన రైతులు దీక్షలు చేస్తే తమ రాజకీయ బలంతో అణచివేసే ప్రయత్నం చేసి కేసులుపెట్టి వేధించారు. రాజధాని కోసం భూములు ఇచ్చినవారిలో 32 శాతం ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల రైతులు ఉన్నారు. తాము భూములు ఇచ్చాము, రాజధాని ఇక్కడే ఉండాలని దీక్షలు చేసిన సదరు సామాజిక వర్గంవారిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించి ఇక్కట్ల పాల్జేసింది గత ప్రభుత్వం. 14 శాతం బీసీ రైతులు, 20 శాతం రెడ్డి సామాజిక వర్గం, 18 శాతం కమ్మ, 9 శాతం కాపు, 3 శాతం ముస్లిం రైతులు భూములు ఇచ్చారు.టీవీ ఛానెల్ ద్వారా రాజధాని ప్రాంత మహిళలపై నీచ వ్యాఖ్యలు చేయించారు. అంటే అక్కడ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర సామాజిక వర్గాల మహిళలందరినీ అవమానించడమే కదా? అమరావతి ప్రాంత చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను అవహేళన చేయడమే కదా?ఈ ప్రాంతంపై కక్షపూరితంగా, ప్రజా రాజధానిగా అభివృద్ధి చేస్తున్న ప్రాంతంపై చెడు ముద్ర వేయడమే ఆ ముఠా దురుద్దేశంగా కనిపిస్తోంది. ఈ విధంగా కుట్రలు చేసి దుష్ప్రచారం చేసిన వ్యక్తులపైనా, వారి వెనుక ఉన్నవారిపైనా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. నీచ వ్యాఖ్యలు చేసినవారిపై చట్ట ప్రకారం చర్యలకు పోలీసులు ముందుకు వెళతారు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో మహిళలు, బాలికలకు భద్రత కరువు

అనంతపురంలో ఇంటర్మీడియెట్ చదువుతున్న గిరిజన బాలిక సాకె తన్మయి కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా, రక్షించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హత్యా ఘటనకు ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు రక్షణ, భద్రత లేకుండాపోయింది. శాంతిభద్రతల నిర్వహణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఫల్యం ఇలాంటి దారుణాల రూపంలో ప్రతిరోజూ కనిపిస్తూనే ఉంది. అనంతపురంలో ఇంటర్మీడియెట్ చదువుతున్న గిరిజన బాలిక సాకె తన్మయిని అత్యంత దారుణంగా హత్య చేశారు. తమ కుమార్తె కనిపించడం లేదని ఈ నెల 3న తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ అమ్మాయిని రక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఆరు రోజుల తర్వాత కూడేరు మండలం బ్రాహ్మణపల్లె సమీపంలో తన్మయి మృతదేహాన్ని గుర్తించారు. తన్మయి హత్య పూర్తిగా యంత్రాంగ వైఫల్యమే. ఒక అమ్మాయి కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినప్పుడు అక్కడ పోలీసులు ఏం చేస్తున్నారు? ప్రభుత్వం ఏం చేస్తోంది? ఆరు రోజుల క్రితం ఫిర్యాదు వచ్చినా సరే ఎందుకు పట్టించుకోలేదు? అసలు రాష్ట్రంలో కేసుల దర్యాప్తు మీద, నేరాల అదుపు మీద దృష్టి ఉందా? కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు, డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. ఈ ప్రభుత్వానికి ప్రజల రక్షణ పట్ల బాధ్యత అనేది ఉందా? తన్మయి హత్యా ఘటనకు ముఖ్యమంత్రి, ప్రభుత్వం బాధ్యత వహించాలి' అని నిప్పులు చెరిగారు. ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన వివరణతో బీజేపీకి సంబంధం లేదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. కాళేశ్వరం కమిషన్ బీజేపీ వైఖరి ఏమిటని ఈటలను అడగలేదని స్పష్టం చేశారు. "ఈటల స్టాండ్.. బీజేపీ స్టాండ్ కాదు. ఆయన బీజేపీ ఎంపీగా అక్కడ హాజరుకాలేదు. బీఆర్ఎసలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో అదే చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి తనకు తెలిసినదేమిటో కమిషన్ ఎదుట చెప్పారు. తప్పు చేయలేదు కాబట్టి ధైర్యంగా విచారణకు వెళ్లారు" అని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు వచ్చింది నిజమా? కాదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై తాము చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. కమిషన్‌ను కలుస్తామని, తమ వైఖరి చెబుతామని వెల్లడించారు. చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ బయటికి వచ్చి ప్రాజెక్టు ఎంతవరకు ఉపయోగకరమో చెప్పాలని సవాల్ చేశారు.తుమ్మల నాగేశ్వర్‌రావు ఆల్ పార్టీ మంత్రి. ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులో చేరి ఆయన మంత్రిగా కొనసాగుతారు" అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, టీడీపీ ప్రభుత్వాల్లో కూడా తుమ్మల మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. శనివారం బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై ఏర్పాటైన విచారణ కమిషన్ ముందు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అబద్ధాలు చెప్పారన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com



# అంగరంగ వైభవంగా బీరప్ప కామరాతి కళ్యాణం

## కళ్యాణం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి

## మహిళలతో ఆకర్షించిన బోనాలు

## గొల్ల కురుమల సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి కళ్యాణం

## భక్తులకు అన్నదాన కార్యక్రమం



యాచారం సూర్య న్యూస్ (జూన్ 09):. మండల పరిధిలో తమ్మలోని గూడ లో గొల్ల కురుమల సంఘం ఆధ్వర్యంలో బీరప్ప కామరాతి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం అనంతరం. స్వామివారి కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. బీరప్ప పండుగను గొల్ల కురుమలు కుల దైవంగా జరుపుకుంటారు. సుమారు ఎనిమిది రోజులు ఈ పండుగను జరుపుకుంటారు. ఒకసారి బీరప్ప పండుగ చేసుకుంటే.. మళ్లీ ఐదేళ్ల తర్వాత వీలును బట్టి బీరప్ప పండుగ చేసుకుంటారు. గొర్ల కాపర్ల దేవుడు బీరప్ప. ఉదయం బియ్యం, సుంకు, డప్పు, డోలు సప్పులతో, ఒగ్గు కళాకారులు పసుపు కుంకుమలతో, పెద్ద పట్నం రాసి, స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు.



స్వామివారికి, ప్రత్యేకంగా బోనాలతో, శివ సత్తులతో విన్యాసాలతో వీక్షించారు. స్వామివారికి కట్నాలు కానుకలు సమర్పించారు. భక్తులు తమ కోరికలు తీర్చాలని స్వామివారికి బలి ఇచ్చారు. కళ్యాణానికి వీక్షించిన భక్తులకు వేలాది



మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణం లో వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు కర్రె బుచ్చయ్య, మాజీ సర్పంచ్ కాలే సంతోష, కాలే మల్లేష్, డైరెక్టర్ గొరిగే అయిలయ్య, కాలె శ్రీశైలం, పత్తి కృష్ణ, సత్తు వెంకట రమణారెడ్డి, చీర రమేష్, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, కారింగ్ యాదయ్య, పాచ్చ భాష, ఓరుగంటి యాదయ్య గౌడ్, కాజ్ మహమ్మద్, కల్లూరు శివ, కాసాని రవి, పాలకూర లక్ష్మీపతి గౌడ్, శంకర్ నాయక్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాలతో శారీరక దృఢత్వం

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.



కొత్తూరు, ప్రభాత సూర్య (జూన్ 9) : క్రీడలతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. మండలం లోని ఎస్.బి. పల్లి గ్రామంలో ఎర్ర శ్రీకాంత్, జామకాయల శివ స్మారకార్థంతొ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. నాలుగు జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్లో ఫైనల్లో రాయల్ చాలెంజ్, తెలుగు టైటాన్ జట్లు తలపడగా విజేతగా తెలుగు టైటాన్స్ జట్టు, రన్నర్ గా రాయల్ చాలెంజ్ జట్లు గెలుపొందాయి. విజేత జట్టుకు 15 వేల నగదు, రన్నర్ గా నిలిచిన తెలుగు టైటాన్ జట్టుకు పదివేల నగదు తో పాటు షీల్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ... యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఐక్యంగా టోర్నమెంట్ విజయవంతం చేయడం పట్ల క్రీడాకారులను ఆయన అభినందించారు. అలాగే గెలుపోటములను పక్కన పెట్టి, క్రీడా స్ఫూర్తిని నింపారని అన్నారు. ఈ టోర్నమెంట్ ద్వారా ఎస్.బి. పల్లి గ్రామంలో కొద్ది రోజులు క్రికెట్ సందడి నెలకొననుంది. ఆర్గనైజర్స్ నరసింహ, కోటయ్య, కన్నయ్య లు టోర్నమెంట్ ప్రధాన స్పాన్సర్ అయిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వద్దే బాలయ్య, అంబటి నరసింహ, ముకుంద రెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, పిఎసిఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు, జామకాయల కృష్ణయ్య, ఎమ్మె కేశవ రాజ్, క్రీడాకారులు కోటయ్య, శివ కృష్ణ, ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు


## రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

## సేంద్రియ ఎరువులను వాడండి

## డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, ఏ రాజేశ్వర్ నాయక్



యాచారం సూర్య న్యూస్ ( జూన్ 09):. మండల పరిధిలో నజిక్ సింగారం లో వ్యవసాయ శాఖ సమన్వయంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం ఈ కార్యక్రమంలో భాగంగా.. ఏ ఆర్ ఐ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, రాజేశ్వర్ నాయక్, డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రసాయన ఎరువులు వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. మైక్రో ఇరిగేషన్ సిస్టమ్స్ డ్రిప్ స్పింకర్లను స్వీకరించడం ద్వారా నీటిపారుదల నీటి వినియోగాన్ని తగ్గించాలని, సేంద్రియ వ్యవసాయం, స్థిరమైన వ్యవసాయం అని అన్నారు. వాతావరణ మార్పుల గురించి రైతులకు అవగాహన కల్పించి, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని రైతులను కోరారు. సింగారం గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు నర్సిరెడ్డి వ్యవసాయంలో తన అనుభవాన్ని పంచుకున్నారు. డాక్టర్ సునీత పందుల బెడద నివారణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. వాన కాలంలో పంటల గురించి, శాస్త్రవేత్తలు క్రమంగా తప్పకుండా సమావేశాన్ని నిర్వహించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి దరఖాస్తులతో గ్రామాల్లో భూ సమస్యలు దూరం



చింతపల్లి ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 9: భూ భారతి చట్టం అమలులో భాగముగా రెవిన్యూ సదస్సులు చింతపల్లి మండలం, నసర్లపల్లి,గొడకొండ్ల గ్రామాలలో 9తేదీ ఉదయం 9.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు ఆయా గ్రామ పంచాయతీలలో నిర్వహించారు. ఈ సదస్సులో భూ సమస్యలు పరిష్కరించుటకు రైతుల నుండి రెవిన్యూ అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. నసర్లపల్లి గ్రామంలో భూ సమస్యలపై 37 దరఖాస్తులు చేసుకోగా గొడకొండ్ల గ్రామంలో 24 దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించి సత్వరమే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తహసిల్దార్ రమాకాంత్ శర్మ, డిప్యూటీ తహసిల్దార్ ఎండి హర్షద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు తెలిపారు. సదస్సులో నసర్లపల్లి, గొడకొండ్ల గ్రామ రైతులు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి (64) ఫిర్యాదులు



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 9: సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (64) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ%-% 24, ఇతర శాఖలకు %-% 40, మొత్తం 64 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠశాలల్లో, హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలో ఉండే విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, హాస్టల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని, చిన్నచిన్న సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆవరణలలో పరిశుభ్రత, పచ్చదనం ఉండాలని, తాగునీటి వసతి వంటి సదుపాయాలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి.




రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 9 : బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇది వరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్-2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సంగీత, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదకు పక్కా ఇల్లు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

## జండగూడెం సుదర్శన్ గౌడ్




కొత్తూరు, ప్రభాత సూర్య (జూన్ 09): నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుంది. నిరుపేదలకు పక్కా ఇల్లు కాంగ్రెస్తోనే సాధ్యం. జండగూడెం సుదర్శన్ గౌడ్. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సి వాడలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేదల సాధక బాధకాలు తెలుసుకొని గత ఎన్నికల సందర్భంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ జగన్,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, నరసింహ,కరాటే నర్సింహ, కర్రోల్ల లక్ష్మయ్య,కర్రోల్ల తిరుపతయ్య,కర్రోల్ల రమేష్,కర్రోల్ల రవి,రవి, తదితరులు పాల్గొన్నారు.

# బండలేమూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం



మంచాల, ప్రభాత సూర్య ప్రదినిధి జూన్ 9: మంచాల్ మండలం బండలేమూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన ప్రతి ఇంటికి వెళ్లి ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముగ్గుపోసి నిర్మాణ పనులు ప్రారంభించారు. బండలేమూర్ గ్రామంలో ప్రతి పేదవాడి ఇందిరమ్మ కళ నెరవేరిందని గతంలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని అనుకున్నామని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇల్లు రావడం జరిగింది.. ప్రతి పేదవాడి కళ నెరవేరిందని అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ అవకాశాన్ని ప్రతి నిరుపేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ నాయకులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# గిరిజన ప్రాంతం దేవరకొండకు మంత్రి పదవి రాకపోవడం బాధాకర పరిణామం

## దేవరకొండ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్.



చింతపల్లి, ప్రభత సూర్య ప్రతినిధి జూన్ 9: తెలంగాణ రాష్ట్రం సాధనలో గిరిజన సమాజం అత్యంత కీలక పాత్ర పోషించినది. ముఖ్యంగా నల్లమల అరణ్య ప్రాంతంలో ఉన్న దేవరకొండ నియోజకవర్గం, దశాబ్దాలుగా అభివృద్ధికి దూరంగా ఉండి, వెనుకబాటులోనే మిగిలిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ఈ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు, నమ్మకంగా ఓటు హక్కును వినియోగించారు. అయినప్పటికీ ఈ ప్రాంతానికి మంత్రిత్వ పదవి రాకపోవడం బాధాకరమైన విషయమే. దేవరకొండ నియోజకవర్గానికి చెందిన ప్రజలు అత్యంత నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ప్రాథమిక సౌకర్యాలు, రోడ్లు, విద్య, వైద్యం వంటి అంశాల్లో ఇప్పటికీ చాలా వెనుకబడి ఉన్న ఈ ప్రాంతానికి ఒక మంత్రి పదవి వస్తే, అది మార్పు కోసం ఒక మైలురాయిగా నిలిచేది. గిరిజనులు, పేదలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఒక దిశానిర్దేశం కావాల్సిన అవసరం ఇప్పుడు మరింత పెరిగింది. మంత్రివర్గంలో ప్రాంతీయ సమతుల్యత అవసరం ఉంది. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలంటే అన్ని ప్రాంతాల వాణిని వినిపించేలా మంత్రివర్గాన్ని రూపొందించాలి. దేవరకొండ వంటి వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది. ఈ దఫా మంత్రి పదవి దక్కకపోవడం గిరిజనుల మనోభావాలను నొప్పించిన అంశం. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని, దేవరకొండకు న్యాయం జరగాలని గిరిజనులు, నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు. దేవరకొండకు న్యాయం జరిగే దిశగా ప్రభుత్వం ప్రగతిపథంలో అడుగులు వేయాలని మనం కోరుకుందామని యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్ తెలిపారు.

# వెలిమినేడు లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



ఇబ్రహీంపట్నం, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 9: ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఎలిమినేడు లబ్ధిదారులు మాట్లాడుతు మా వెనకాల కనిపిస్తున్న ఇళ్లు కూడా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లు, 10 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ ఇల్లు వచ్చినవేనని అంటే మళ్లీ ఇప్పుడే ఇళ్లు వస్తునందుకు మాకు చాలా సంతోషంగా ఉందని, మాకోసం ఉచిత బస్ ప్రయాణం, ఉచిత కరెంట్, సన్నబియం, గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫి, చేస్తునందుకు సీఎం రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రామచంద్రయ్య, మంకాల శేఖర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల యాదగిరి, పట్నం శివశంకర్, పొగాకు స్వామి, గట్టుజంగయ్య, కొత్త హనుమంత్, యాదయ్య, రాజేష్, గ్రామ కార్యదర్శి రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

# నాగన్ పల్లి లో బడిబాట కార్యక్రమం



ఇబ్రహీంపట్నం ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 9: బడి బాట కార్యక్రమం లో బాగంగా గ్రామ సభ నిర్వహించి పంచాయతీ కార్యదర్శి సంపత్ , గ్రామ ప్రత్యేక అధికారి రఘు, అంగన్వాడీ టీచర్ నాగరాణిని




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగన్పల్లి ఉపాధ్యాయబృందం ఏ ఏ పి సి చైర్మన్ పద్మతో కలిసి విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# దమ్ము ధైర్యం ఉంటే అమరావతి ప్రాంతంలో జగన్ పర్యటించాలని సవాల్ చేసిన రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి

### జగన్ పై రేణుకా చౌదరి తీవ్ర వ్యాఖ్యలు

### తండ్రి వైఎస్ఆర్ అంత్యక్రియలు కాకమునుపే సంతకాల సేకరణ చేసిన ఘనుడు జగన్: రేణుకా చౌదరి

### సాక్షి టీవీ యాజమాన్యంపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేస్తానన్న రేణుకా చౌదరి




దమ్ము, ధైర్యం ఉంటే వైఎస్ జగన్ అమరావతి ప్రాంతంలో పర్యటించాలని రాజ్యసభ సభ్యురాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు రేణుకా చౌదరి సవాల్ విసిరారు. సాక్షి ఛానల్ డిబేట్లో జర్నలిస్ట్ కృష్ణంరాజు అమరావతి ప్రాంతంపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. జర్నలిస్ట్ కృష్ణంరాజుతో పాటు యాంకర్గా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు, సాక్షి యాజమాన్యంపై రాష్ట్ర వ్యాప్తంగా ఫిర్యాదుల పరంపర కొనసాగుతోంది. ఈ అంశంపై రేణుకా చౌదరి ఓ ప్రముఖ ఛానెల్లో జరిగిన చర్చా కార్యక్రమంలో ఘాటుగా స్పందించారు. వైఎస్ జగన్మోహనరెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వైఎస్ జగన్ మానసిక చికిత్సను తాను ఉచితంగా చేయిస్తానని ప్రకటించారు. అమరావతి ప్రాంత మహిళలపై చేసిన అసభ్యకర వ్యాఖ్యల పట్ల ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనూ జగన్మోహనరెడ్డి వ్యవహరించిన తీరుపైనా ఆమె విమర్శలు చేశారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికకాయానికి అంత్యక్రియలు జరగకముందే అధికార దాహంతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జగన్ చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంలో గుర్తు చేస్తూ వైఎస్ జగన్ తీరు దున్నపోతు మీద వర్షం పడిన చందంగా ఉందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాడు జగన్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తే ఎలా వ్యవహరించారో అందరూ చూశారని అన్నారు. బయట వాళ్లను మాటలు అంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అమరావతిపై వైఎస్ జగన్ పట్టిన కక్షసాధింపు అందరికీ గుర్తుందన్నారు. మహిళలను జగన్ అతి తక్కువగా అంచనా వేశారని, దీనిని త్వరలో తానే నిరూపిస్తానని పేర్కొన్నారు. సాక్షి పేపరు, సదరు టీవీని ముందు మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు లేఖ రాస్తానని చెప్పారు. మహిళలు వేసుకున్నవి గాజులు కాదని, విష్ణు చక్రాలని ఆమె అభివర్ణించారు. జగన్ బతుకేమిటో తనకు తెలుసునని అన్నారు. అమరావతి మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఎవరైనా తీవ్రంగా వ్యతిరేకించడమే కాదు ఖండిస్తారని రేణుకా చౌదరి పేర్కొన్నారు.

## ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే పాకిస్తాన్‌లో బహుమతి దక్కుతుంది..



**న్యూఢిల్లీ,:** పాకిస్తాన్ తీరును మరోసారి కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రంగా విమర్శించారు. "ఆపరేషన్ సిందూర్" గురించి విదేశాలకు వివరించే భారత దౌత్య బృందానికి థరూర్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ బృందం అమెరికా డిప్యూటీ సెక్రటరీ ఆఫ్ స్టేట్ క్రిస్టోఫర్ లాండౌతో సమావేశమైంది. అల్-ఖైదా నాయకుడు ఒసామా బిన్ లాడెన్‌ను గుర్తించి, నిర్మూలించడానికి అమెరికాకు సహాయం చేసిన వైద్యుడు డాక్టర్ షకీల్ అఫ్రిది పట్ల పాకిస్తాన్ వ్యవహరించిన తీరును థరూర్ విమర్శించారు. యూఎస్ కాంగ్రెస్ సభ్యుడు బ్రాడ్ షెర్‌మెన్ సోషల్ మీడియాకు ప్రతిస్పందనంగా థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ అఫ్రిది విడుదల కోసం ఒత్తిడి తీసుకురావాలని అమెరికాలో ఉన్న పాకిస్తాన్ డెలిగేషన్‌ని షెర్‌మెన్ కోరారు. థరూర్ స్పందిస్తూ.. "పాకిస్తాన్ ఉగ్రవాద సూత్రధారి ఒసామా బిన్ లాడెన్‌కు (కంటోన్మెంట్ నగరంలోని ఆర్మీ క్యాంప్ సమీపంలోని సురక్షితమైన ఇంట్లో!) ఆశ్రయం కల్పించడమే కాకుండా, అమెరికన్లకు అతని స్థానాన్ని తెలిపిన ధైర్యవంతుడైన వైద్యుడిని అరెస్టు చేసి శిక్షించిన దేశం అని బ్రాడ్ షెర్‌మన్ గుర్తు చేశారు. పాకిస్తాన్‌లో మీరు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినందుకు ప్రతిఫలం పొందుతారు, ఉగ్రవాదులను బహిర్గతం చేసినందుకు హింసించబడతారు!" అని అన్నారు. డాక్టర్ షకీల్ అఫ్రిది అల్ ఖైదా నాయకుడు ఒసామా బిన్ లాడెన్‌ని అమెరికా వేటాడటంలో అమెరికాకు సహకరించారు. పాకిస్తాన్ ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్సుకు చెందిన ఆరోగ్య అధికారి అయిన అఫ్రిదిని 2008లో పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థ లష్కరే ఇస్లాం కమాండర్ మంగళ్ బాగ్ అపరిచాడు.

## మణిపూర్‌లో మరోసారి చెలరేగిన హింస.. ఆ జిల్లాలో కర్ఫ్యూ..



**న్యూఢిల్లీ,:** మణిపూర్‌లో మరోసారి హింస చెలరేగింది. శనివారం అనేక జిల్లాల్లో హింస చెలరేగింది. దీంతో బిష్ణుపూర్ జిల్లాలో కర్ఫ్యూ విధించారు. ఐదు జిల్లాల్లో ఇంటర్నెట్‌ను నిషేధించారు. శనివారం రాత్రి మెయిటీ సంస్థ నాయకుడు అరంబై టెంగోల్, అనేక మంది ఇతర నాయకులను పోలీసులు అరెస్టు చేసిన తర్వాత హింస చెలరేగింది. నిరసనకారులు వీధుల్లోకి వచ్చి బస్సులు, వాహనాలకు నిప్పు పెట్టారు. ఆస్తులను ధ్వంసం చేశారు. ఆ తర్వాత హింసాత్మక ఘర్షణలు ప్రారంభమయ్యాయి. నిరసనకారులు తమపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటామని ప్రభుత్వాన్ని బెదిరించారు. దీనికి సంబంధించిన వీడియో కూడా బయటకు వచ్చింది. దీనిలో చాలా మంది నిరసనకారులు నిలబడి ఒంటిపై పెట్రోల్ పోసుకుంటున్నట్లు వీడియోలో ఉంది. అరంబాయి టెంగోల్ అరెస్టు తర్వాత.. శనివారం రాత్రి ఇంఫాల్ తూర్పు, పశ్చిమ జిల్లాల్లో కూడా భారీ నిరసనలు చెలరేగాయి. రాజధాని ఇంఫాల్‌లోని అనేక ప్రాంతాల్లో నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణలు జరిగాయి. ఇంఫాల్‌లోని ఖురాయ్ లామ్‌లాంగ్ ప్రాంతంలో, కోపంతో ఉన్న నిరసనకారులు బస్సులను తగలబెట్టారు. టైర్లు తగలబెట్టి రోడ్లను దిగ్బంధించారు. భద్రతా దళాలతో ఘర్షణకు దిగారు. నిరసనకారులు ఇక్కడితో ఆగలేదు. ఇంఫాల్ విమానాశ్రయంలోని తులిహాల్ గేటు వెలుపల గుమిగూడారు. ఆందోళనకారులు రాత్రిపూట విమానాశ్రయ రోడ్డులో ట్రాఫిక్‌ను అడ్డుకుని, రాత్రంతా అక్కడే నిద్రపోయారు.రాజధానిలో పెరుగుతున్న హింసను చూసి పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్‌ను ప్రయోగించారు. లాఠీ ఛార్జ్‌లో ఓ వ్యక్తి మరణించినట్లు సమాచారం.

## తొక్కిసలాట ఘటనలో సంచలన విషయాలు..
## ముందే ప్రభుత్వానికి లేఖ రాసిన డీసీపీ..!



**న్యూఢిల్లీ,:** బెంగళూరు తొక్కిసలాట ఘటనలో 11 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఇప్పటికే కేసులు నమోదయ్యాయి. తాజాగా ఈ అంశంపై సంచలన విషయాలు బయటకు వచ్చాయి. తాజాగా విధానసౌధ భద్రతా విభాగం డీసీపీ ఎం.ఎన్. కరిబసవనగౌడ రాసిన లేఖ బయటపడింది. అందులో కర్ణాటక సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించినట్లు తేలసింది. జూన్ 4న, డీసీపీ కర్ణాటక ప్రభుత్వానికి లేఖ రాశారు. "ఆర్సీబీకి దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు. లక్షలాది మంది వేడుకకు రావొచ్చు. భద్రతా సిబ్బంది కొరత ఉంది. అభిమానుల భారీగా తరలి వస్తే అనుకోని ఘటనలు జరగవచ్చు. ప్రజా ప్రవేశ పాస్‌లను రద్దు చేయాలి. విధానసౌధ ప్రాంగణంలో సీసీటీవీ నిఘా అసంపూర్ణంగా ఉంది. దీనివల్ల భద్రతా సమస్యలు తలెత్తవచ్చు." అని ముందుగానే పరిపాలనా సంస్కరణల శాఖ కార్యదర్శి జి. సత్యవతికి రాసిన లేఖలో హెచ్చరంచారు. పీడబ్ల్యూడీ రెండు గంటల ముందుగానే వేదికను తనిఖీ చేసి, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తప్పనిసరి అని డీసీపీ పేర్కొన్నారు. విద్యుత్ పరికరాలకు ప్రత్యేక ఫిట్‌నెస్ సర్టిఫికేట్ గురించి కూడా ప్రస్తావించారు. ట్రాఫిక్, శాంతిభద్రతల మధ్య సమన్వయం లోపాన్ని డీసీపీ లేఖలో ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఇతర జిల్లాల నుంచి అదనపు పోలీసు బలగాలను పిలిపించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. డీసీపీ లేఖ రాసినప్పటికీ.. ప్రభుత్వం దానిని పట్టించుకోలేదు. ఎటువంటి నిర్దిష్ట చర్యలు తీసుకోలేదు. ఫలితంగా, బెంగళూరు ప్రమాదంలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు.

## మాగంటి మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది: నారా లోకేష్



**అమరావతి,:** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల ఏపీ మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. మాగంటి అకాల మరణం బాధాకరమన్నారు. తెలుగుదేశం పార్టీతోనే మాగంటి గోపీనాథ్ గారి రాజకీయ ప్రస్థానం మొదలైందని గుర్తు చేశారు. మాగంటి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. మాగంటి కుటుంబ సభ్యులకు నారా లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాగంటి గోపీనాథ్ ఈరోజు కన్నుమూశారు. ఈనెల 5న ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 5.45 గంటలకు తుదిశ్వాస విడిచారు. 'హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గారి మృతి దిగ్భ్రాంతికి గురిచేసింది. గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన అకాల మరణం పొందడం బాధాకరం. తెలుగుదేశం పార్టీతోనే మాగంటి గోపీనాథ్ గారి రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1982లో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన 1985లో హైదరాబాద్ నగర తెలుగు యువత అధ్యక్షుడిగా పనిచేశారు. 2014లో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యేగా వరుసగా మూడు సార్లు విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం కృషి చేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మాగంటి గోపీనాథ్ గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని నారా లోకేష్ ట్వీట్ చేశారు.

## చాట్ జీపీటీ వాడకంలో.. భారత్ నంబర్ 1

### రెండో స్థానంలో అమెరికా
### 13.5% యూజర్లతో ప్రపంచంలో టాప్
### 10.8 కోట్లకు చేరిన వినియోగదారులు
### డీప్‌సీక్ వినియోగంలోనూ టాప్-3లో
### భారతీయుల జీవితంలో ఏఐ మమేకం




వాడకం అంటే మనవాళ్లదే. రెండేళ్ల క్రితం అందుబాటులోకి వచ్చిన 'చాట్‌జీపీటీ' భారతీయులకు అత్యంత ఇష్టమైన యాప్‌గా అవతరించింది. చాట్‌జీపీటీ వినియోగంలో ప్రపంచంలో 13.5% మంది యూజర్లతో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. అమెరికాను కూడా వెనక్కి నెట్టి ఔరా అనిపించింది. చాట్‌జీపీటీ వినియోగదారుల సంఖ్య భారత్‌లో 10.8 కోట్లకు చేరుకుంది. దీన్ని బట్టి భారతీయుల జీవితాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎలా మమేకం అయిపోయిందో అర్థం చేసుకోవచ్చు. టెక్నాలజీ వాడకంలో మనవాళ్లను కొట్టేవారే లేరని మరోసారి నిరూపితమైంది. చాట్‌జీపీటీ యూజర్లలో భారతీయులు నంబర్‌వన్‌గా నిలిచారు. అమెరికా కూడా మన తరవాతే ఉంది. యూఎస్ వాటా 8.9% మాత్రమే. ఇండోనేసియా 5.7, బ్రెజిల్ 5.4, ఈజిప్ట్ 3.9, మెక్సికో 3.5, పాకిస్తాన్ 3, జర్మనీ 3, ఫ్రాన్స్ 2.9, వియత్నాం 2.6% వాటాతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఏఐ ఆధారిత ఈ చాట్‌బాట్ సాంకేతిక నిపుణులకు మాత్రమే పరిమితం కాలేదు. విద్యార్థులు, కంటెంట్ క్రియేటర్స్‌కు తోడు సామాన్యులూ మన దేశంలో తెగ వాడేస్తున్నారు. హోంవర్క్‌లో సహాయం, మనసుకి నచ్చిన వారికి సందేశం, కావాల్సిన సమాచారాన్ని సేకరించడం, కంటెంట్ క్రియేషన్ .. అవసరం ఏదైనా అమెరికన్ కంపెనీ రూపొందించిన ఈ చాట్‌బాట్ వేగంగా భారత్‌లో విస్తరిస్తోందని క్వీన్ ఆఫ్ ది ఇంటర్నెట్‌గా ప్రసిద్ధి చెందిన విశ్లేషకురాలు, వెంచర్ క్యాపిటలిస్ట్ మేరీ మీకర్ తన '2025 ఏఐ ట్రెండ్స్' నివేదికలో తెలిపారు. అంతేగాక చైనా తయారీ ఏఐ చాట్‌బాట్ 'డీప్‌సీక్' వినియోగంలోనూ భారతీయులు మూడో స్థానంలో నిలిచారు. ప్రపంచ వినియోగదారుల్లో 6.9 శాతం మంది మనదేశం నుంచే ఉన్నారు. 33.9% వాటాతో చైనా, 9.2%తో రష్యా టాప్-2లో ఉన్నాయి. డీప్‌సీక్ మొత్తం వినియోగదార్ల సంఖ్య 5.4 కోట్లు.

### తెలుగులోనూ వినియోగం..

ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య భారీగా పెరగడం, బలమైన, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిశ్రమ, డిజిటల్ పరివర్తనకు ప్రభుత్వ మద్దతు, ప్రాంతీయ భాషలపై దృష్టి పెట్టడం వంటి వివిధ అంశాలు ఏఐ వినియోగంలో ఈ పెరుగుదలకు కారణమని నివేదిక వెల్లడించింది. చాట్‌జీపీటీ తెలుగు, హిందీ, మలయాళం, తమిళం వంటి అనేక భారతీయ భాషలను సపోర్ట్ చేస్తుంది. అంటే మనకు కావాల్సిన సమాచారాన్ని తెలుగులోనూ అందిస్తుందన్నమాట. స్మార్ట్‌ఫోన్లు అందుబాటు ధరల్లో లభించడం, ఇంటర్నెట్ వేగం దూసుకెళ్లడం కూడా చాట్‌జీపీటీ వాడకం అధికం కావడానికి ముఖ్యమైన కారణంగా చెప్పవచ్చు.

### రోజుకు 100 కోట్లకుపైగా..

చాట్‌జీపీటీ వేదికగా రోజుకు 100 కోట్లకుపైగా సర్చెస్ నమోదవుతున్నాయంటే నోరెళ్లబెట్టాల్సిందే. వార్షిక సర్చెస్ 36,500 కోట్లకు చేరుకోవడానికి గూగుల్‌కు 11 ఏళ్ల సమయం పడితే.. చాట్‌జీపీటీ ఈ మైలురాయిని 5.5 రెట్లు వేగంగా రెండేళ్లలోనే అందుకుంది. 2022 నవంబర్ 30న రంగ ప్రవేశం చేసిన చాట్‌జీపీటీ ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది వినోదం, ఆటల కోసం కాకుండా నేర్చుకోవడానికి, రాయడానికి, కోడింగ్ కోసం, కంటెంట్ క్రియేట్ చేయడానికి దీనిని ఉపయోగిస్తున్నందున ప్రజాదరణ విపరీతంగా పెరిగింది. చాట్‌జీపీటీకి అంతర్జాతీయంగా 80 కోట్ల మంది నెలవారీ యాక్టివ్ యూజర్లున్నారు. 21 నెలల క్రితంతో పోలిస్తే చాట్‌జీపీటీ యాప్‌లో మూడు రెట్లు ఎక్కువ సమయాన్ని యూజర్లు వెచ్చిస్తున్నారు.

### చెల్లించేందుకూ సిద్ధం..

ఇంకా ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. చాట్‌జీపీటీ పెయిడ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య గణనీయంగా పెరిగి 2 కోట్లు దాటింది. ఈ సంఖ్య సంవత్సరానికి 153 శాతం చొప్పున దూసుకెళుతోంది. ఈ ప్లాట్‌ఫామ్ మాతృ సంస్థ అయిన ఓపెన్ ఏఐకి పెద్ద మొత్తంలో ఆదాయ వనరుగా అవతరించింది. ఏడాదిలోనే ఈ మొత్తం పది రెట్లు పెరిగింది. చాట్‌బాట్ ఒక్కటే కంపెనీకి ఏటా రూ.31,709 కోట్ల ఆదాయాన్ని అందిస్తోంది. ఎక్కువ మంది యూజర్లు మెరుగైన ఫీచర్ల కోసం చెల్లించేందుకు వెనుకాడడం లేదు.

### డెస్క్‌టైమ్ అధ్యయనం ప్రకారం..

ఏఐ జోరులో భారత్ అగ్రగామిగా కొనసాగుతుందనడంలో సందేహం లేదు. ఈ ధోరణి కారణంగా దేశం నుంచి మరిన్ని ఏఐ స్టార్టప్‌లు ఉద్భవించడానికి దారితీసే అవకాశం ఉంది. డెస్క్‌టైమ్ అధ్యయనం ప్రకారం 92.2% భారతీయ కార్యాలయాలు తమ రోజువారీ కార్యకలాపాలలో చాట్‌జీపీటీ వినియోగాన్ని అనుమతించాయి. చాట్‌జీపీటీని స్వీకరించడంలో అమెరికా కంటే భారత్ చాలా ముందుంది. యూఎస్ కార్యాలయాలలో 72.2% మాత్రమే చాట్‌జీపీటీని ఉపయోగిస్తున్నాయి.

## ఈ నగరాలు...సముద్రం పాలు!

### తీరప్రాంతాలను శరవేగంగా కబళిస్తున్న కడలి
### ప్రపంచమంతటా పెరుగుతున్న సముద్రమట్టాలు
### సమస్యకు చెక్ పెట్టేందుకు దేశాల ప్రయత్నాలు



నదీజలాలు. నాగరికతకు పుట్టినిళ్లు. అత్యంత భారీ వర్షాలు వచ్చినప్పుడు ఉగ్రరూపంలో ఉప్పొంగినా తర్వాత సాధారణ స్థితికి వచ్చి మానవులకు ఎన్నో రకాలుగా ఉపయోగపడతాయి. కానీ సముద్రజలాలు అలాకాదు. ప్రపంచవ్యాప్తంగా సముద్రతీరమున్న ఎన్నో పట్టణాలను ఇప్పుడు సముద్రజలాల పెరిగే నీటిమట్టాలు అక్కడి ప్రజల్లో ఆందోళన మట్టాలను అమాంతం పెంచేస్తున్నాయి. తరతరాలుగా తీరప్రాంతాల్లోనే స్థిరనివాసం ఏర్పాటుచేసుకుని ఉంటున్న స్థానికులను సాగరజలాలు ఇప్పుడు బద్ధశత్రువుగా మారాయి. తీవ్రమైన వ్యాధి శరీరాన్ని కబళించినట్లు ఈ సముద్రజలాలు నెమ్మదిగా ఆయా తీరప్రాంతాల సమతల భూభాగాలను శాశ్వతంగా తనలో కలిపేసుకుంటున్నాయి. శరవేగంగా పెరుగుతున్న సముద్ర నీటిమట్టాలు ఇప్పుడు కోట్లాది మంది ప్రజలకు కంటిమీద కనుకులేకుండా చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా డజనుకుపైగా తీరప్రాంతాల్లో సముద్ర నీటిమట్టాలు ఇటీవలికాలంలో చాలా అత్యధిక వేగంతో పెరుగుతున్నాయని సింగపూర్‌లోని నాంయాంగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీ(ఎన్‌టీయూ) శాస్త్రవేత్తలు కుండబద్దలు కొట్టారు. 2014 నుంచి చూస్తే గత ఆరేళ్లలోనే ఏటా ఒక సెంటీమీటర్ ఎత్తు సముద్రజలాల నీటిమట్టం పెరుగుతూ తీరప్రాంతాలను శాశ్వతంగా ముంచేసినట్లు తాజా అధ్యయనంలో తేలింది. ఆసియా, ఆఫ్రికా, యూరప్, ఉత్తర అమెరికా, ద.అమెరికా ఖండాల్లో 48 తీరనగరాలకు తీరనిశోకంగా సాగరజలాలు మారాయని అధ్యయనం పేర్కొంది. వాతావరణ మార్పులకుతోడు కుంగిపోతున్న భూమి కారణంగా ఈ సమస్య తీవ్రమవుతోందని తేలింది. రెండేళ్ల క్రితం ఈశాన్యచైనాలోని తియాంజిన్ నగరంలో తీరప్రాంత వీధులన్నీ కుంగడంతో వేలాది మందిని అపార్ట్‌మెంట్ల నుంచి హుటాహుటిన ఖాళీ చేయించారు. 2014 నుంచి 2020 ఏడాది వరకు చూస్తే తియాంజిన్ నగర భూభాగం ఏటా 18.7 సెంటీమీటర్లమేర కుంగింది. సముద్రజలాలు పెరిగి భూగర్భజలాలు పెరగడంతో నేల కుంగింది.

### ముంపు బారిన ముంబై

దేశ వాణిజ్య రాజధాని ముంబై మహానగరాన్నీ ముంపు సమస్య పట్టిపీడిస్తోంది. 2014 నుంచి చూస్తే సంవత్సరానికి 0.01 సెం.మీ.ల నుంచి 5.9 సెంటీమీటర్ల స్థాయిలో ముంబైలోని చాలా ప్రాంతాలను సముద్రనీరు ముంచేసింది. ఏటా 1 సెం.మీ.చొప్పున నేల సముద్రజలాల్లో కలిసిపోతున్న చోట్ల 62 లక్షల మంది జీవిస్తున్నట్లు ఎన్‌టీయూ అధ్యయనకారులు ప్రకటించారు. మాతుంగా ఈస్ట్‌లోని కింగ్ సర్కిల్ స్టేషన్ ప్రాంతం వేగంగా ముంపునకు గురవుతోంది. ఇక్కడ ఏటా 2.8 సె.మీ.ల మేర సముద్రజలాలు పెరుగుతున్నాయి. విశ్వవ్యాప్తంగా సాగరజలాలు గత ఏడాది 0.59 సెంటీమీటర్లమేర ఎగిశాయని నాసా అధ్యయనంలో స్పష్టమైంది. భూగర్భజలాలను విచ్చలవిడిగా తోడేయడం, ఊహించనంత బరువుతో ఆకాశహర్మ్యాలను నిర్మించడం, నిరాటంకంగా కొనసాగుతున్న మెట్రో ప్రాజెక్ట్ పనులు, చిత్తడినేలలను ప్రభుత్వాలు పునరుద్ధరించడం తదితర కారణాలు సైతం మహానగరంలోకి సాగరజలాలు చొచ్చుకొచ్చేలా చేస్తున్నాయి. కనీసం 50 లక్షల జనాభా ఉన్న సముద్రతీర నగరాల వెంట సముద్రనీటిమట్టాలు పెరుగుతున్న అంశాన్ని ఉపగ్రహాల సాయంతో విశ్లేషించి ఈ అధ్యయనం చేశారు.

### అగ్రరాజ్యంలోనూ..

అమెరికాలోనిమయామీసిటీనిసాగరజలాలు ముంచెత్తుతున్నాయి. 2014 నుంచి 2020 వరకు చూస్తే మయామీ సిటీలో కోకోనట్ గ్రోవ్‌సహా చాలా ప్రాంతాలు గరిష్టంగా 2.2 సెంటీమీటర్లమేర సముద్రజలాల మట్టాలు పెరిగాయి. ఏటా 1 సెం.మీ. సముద్రనీరు పెరుగుతున్న ప్రాంతాలు 43,000 మందికిపైగా అమెరికన్లు నివసిస్తున్నారు.

## ఎట్టకేలకు జనగణన



దేశంలో జనగణన నిర్వహించబోతున్నట్టు ఆరేళ్ల సుదీర్ఘ జాప్యం అనంతరం బుధవారం అధికారిక ప్రకటన వెలువడింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఈనెల 16న విడుదల చేస్తామని, 2027 మార్చి 1తో ఈ మొత్తం ప్రక్రియ పూర్తవుతుందని అందులో తెలియజేశారు. అంటే ఆ ఏడాది ఫిబ్రవరి 28తో జనగణనను ముగిస్తారన్నమాట. మంచు కురిసే లద్దాఖ్, జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో వచ్చే ఏడాది అక్టోబర్ 1కల్లా జనగణన ప్రక్రియ ముగుస్తుంది. అంటే సెప్టెంబర్ నెలాఖరుకు జనగణన పూర్తవుతుంది. ఈ నెల 16న నోటిఫికేషన్ విడుదల కాబోతోంది. ఆ తర్వాతగానీ మెథడాలజీ తదితర వివరాలపై స్పష్టత రాదు. ప్రక్రియ ముగించదల్చుకున్న తేదీని గమనిస్తే వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి తుది గణాంకాలు వెల్లడికావొచ్చని తెలుస్తోంది. కనుక ప్రస్తుత లోక్‌సభ గడువు ముగిసేలోగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ఉండకపోవచ్చు. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారి జనగణనతోపాటు కులగణన కూడా వుండబోతోంది. రాజకీ యంగా, సామాజికంగా సంచలనం కలిగించగల కులగణన స్వరూప స్వభావాలేమిటో తెలియా లన్నా నోటిఫికేషన్ వచ్చేవరకూ ఆగాల్సిందే. జనగణన రెండు దశల్లో వుంటుంది. మంచుకురిసే ప్రాంతాలు మినహా దేశంలో మిగిలినచోట్ల వచ్చే ఏడాది మార్చి-ఏప్రిల్ నెలల్లో తొలి దశఉంటుంది. అందులో నివాస గృహాలు, వాటి యాజమాన్య వివరాలు, నివాసం వుండేవారి సంఖ్య, వారికి ఎలాంటి సౌకర్యాలున్నాయో, ఏయే వాహనాలున్నాయో లెక్కేస్తారు. రెండో దశలో ఇంటి యజమాని పేరు, ఆయన భార్యాపిల్లలు, విద్యార్హతలు, ఉద్యోగ వ్యాపార వివరాలు, ఆదాయ వనరులు, కులమతాలు వగైరాలు తెలుసుకుంటారు. ప్రభుత్వాలకు డేటా ప్రాణప్రదమైనది. ఏ విధానం రూపొందించాలన్నా, ఏ పథకం ప్రవేశ పెట్టాలన్నా, ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్నా వాటి లబ్ధిదారులెందరు, ప్రభుత్వ నిర్ణయాల ప్రభావం ఎందరిపై పడుతుంది వగైరా అంశాలన్నీ అవసరమవుతాయి. దేశంలో పట్టణీకరణ విస్తృతి, స్త్రీ పురుష నిష్పత్తి, కుటుంబాల ఆర్థిక స్థితిగతులు, వలసలు, నివాసగృహాల తీరుతెన్నులు వగైరాలన్నీ జనగణనలోనే వెల్లడవుతాయి. మహిళలకు అవసరమైన పథకాలకూ, దారిద్ర్య నిర్మూలన పథకాల రూపకల్పనకూ, గృహనిర్మాణం, ఉపాధి హామీ పథకం వంటివి ఎక్కడెక్కడ అవసరమో తేల్చడానికి జనగణనే ఆధారం. ఒక్కమాటలో చెప్పాలంటే దేశ సంపూర్ణ ముఖచిత్రం ఈ జనగణన ద్వారా ఆవిష్కృతమవుతుంది. ఆఖరుగా 2011లో జనగణన జరిగింది గనుక 2021లో వాస్తవంగా తదుపరి జనగణన వుండాలి. అది మొదలుకాబోతోందని 2019 డిసెంబర్‌లో కేంద్రం ప్రకటించింది కూడా. ఆ ప్రక్రియ తొలి దశ 2020లో మొదలయ్యేలోగానే కరోనా మహ మ్మారి విరుచుకుపడటంతో జనగణన కాస్తా మూలనబడింది. ఆ తర్వాతైనా దాన్ని ప్రారంభించా లన్న ఆసక్తి కేంద్రంలో ఎందుకనో కనబడలేదు. కారణాలేమిటో కూడా చెప్పలేదు. కరోనా ప్రభావం తగ్గాక ప్రపంచంలో అమెరికా, చైనా, జపాన్, జర్మనీ, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి 143 దేశాలు యుద్ధప్రాతిపదికన జనగణన పూర్తిచేశాయి. మనతోసహా 44 దేశాలు మాత్రమే దానికి దూరంగా వున్నాయి. కేంద్ర హోంశాఖ ప్రతినిధి చెప్పినట్టు అప్పుడు జనగణన పూర్తయిన దేశాల్లో లభ్యమైన డేటా నాణ్యమైనది, సమగ్రమైనదీ కాదని తేలివుండొచ్చు. కానీ విధాన నిర్ణయాల రూప కల్పనలో అక్కడి ప్రభుత్వాలకు ఎంతో కొంత పనికొచ్చింది. అసలు లేనిదానికన్నా ఇది మేలే. మన వరకూ చూస్తే జనగణన ఆలస్యం వల్ల విద్య, ఆరోగ్యం, ఆర్థిక స్థితిగతులు వంటి 15 అతి కీలకమైన సర్వేలు నిలిచిపోయాయి. ఫలితంగా పథకాల అమలు చీకట్లో తడుములాటగా మిగిలింది. దేశంలో చాలామంది, ముఖ్యంగా రాజకీయంగా చురుగ్గా ఉండదల్చుకున్నవారు ఎదురు చూసేది నియోజకవర్గాల పునర్విభజన గురించే. 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973లో లోక్ సభ స్థానాల సంఖ్యను 543గా నిర్ధారించారు. ఆ తర్వాత పునర్విభజన జోలికెళ్తే సమస్య లెదురవు తాయన్న భయంతో రెండు రాజ్యాంగ సవరణల ద్వారా దాన్నే కొనసాగిస్తున్నారు. ఈశాన్య రాష్ట్రా ల్లోనూ, తూర్పునున్న హిందీయేతర రాష్ట్రాల్లోనూ, దక్షిణాది రాష్ట్రాల్లోనూ కేంద్ర ప్రభుత్వ కుటుంబ నియంత్రణ సమర్థంగా అమలుకావటంతో జనాభా రేటు నియంత్రణలో వుంది. కానీ హిందీ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఆ విషయంలో చొరవచూపలేదు. దాంతో అక్కడ జనాభా పెరిగింది. జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన ప్రక్రియవుంటుంది కనుక తమ ప్రాంతాల్లో లోక్‌సభ స్థానాలు గణనీయంగా తగ్గుతాయని హిందీయేతర రాష్ట్రాలు వాదిస్తున్నాయి. 2011నాటి జనగణన తుది ఫలితాలు 2013లో వెల్లడయ్యాయి. ఇప్పుడు కూడా అదే సమయంపడితే 2029లోగానీ పూర్తి ఫలితాలు రావు. ఆ తర్వాతే పునర్విభజన ప్రక్రియ ఉంటుందని భావించాలి. జాప్యం మాటెలావున్నా జనగణన ప్రారంభం కాబోతోందన్న ప్రకటన హర్షించదగ్గది. సాధా రణ ప్రజానీకానికి జనగణనపై పెద్దగా ఆసక్తివుండదు. కానీ విధాన నిర్ణేతలూ, విశ్లేషకులూ దీన్ని ప్రాణప్రదంగా భావిస్తారు. ఎందుకంటే అన్ని రకాల సర్వేలకూ ఇదే ప్రాతిపదిక. నేతలూ, పార్టీలూ సరేసరి. ఎవరినుద్దేశించి ఎలాంటి పథకాలు రూపొందించాలో, ఏ సమస్యల్ని ప్రధానంగా ప్రస్తావించాలో నిర్ణయించుకోవటానికి జనగణన తోడ్పడుతుంది. ఈ ప్రక్రియకు అధునాతన సాంకేతికతను సద్వినియోగం చేసుకోవటం, పారదర్శకతకు చోటీయటం అవసరం. ఇక 1931 తర్వాత తొలిసారి కులగణన జరుగుతున్నందువల్ల వివాదాలు తలెత్తకుండా జాగరూకతతో వ్యవహరించాలి.

నేటి ప్రభాత సూర్య జాతీయ తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

# ట్రంప్ శాంతిమంత్రం

## (విశ్లేషణ)

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈసారి ఎవరి అంచనాలకూ అందకూడదన్న సంకల్పంతో ఉన్నట్టు కనబడుతోంది. సరిగ్గా నెల్లాళ్ల క్రితం ఆయన ఇరాన్‌పై ఆంక్షల తీవ్రతను పెంచారు.అంతే కాదు... తనను చంపటానికి ప్రయత్నిస్తే ఇరాన్ తుడిచిపెట్టుకుపోతుందని తీవ్రంగా హెచ్చరించారు. తనకేం జరిగినా వెనువెంటనే ఇరాన్‌పై దాడి చేయాలని ఇప్పటికే ఆదేశాలిచ్చానన్నారు. నాలుగు రోజుల క్రితం ఆయన హఠాత్తుగా స్వరం మార్చారు. అణు ఒప్పందంపై చర్చలకు రావా లని ఇరాన్‌కు పిలుపునిచ్చారు. అందుకు సంబంధించి తాజాగా ఒక లేఖ కూడా విడుదల చేశారు.సైనిక చర్య తీసుకుంటే ఇరాన్ భయంకరమైన పరిణామాలు చవిచూసే పరిస్థితి ఏర్పడుతుంది గనుకే చర్చలకు పిలుపునిచ్చానని ట్రంప్ వివరణనిచ్చారు. తొలిసారి అధికారంలోకొచ్చినప్పుడు అంతక్రితం ఒబామా హయాంలో కుదిరిన అణు ఒప్పందాన్ని కాస్తా ట్రంప్ 2018లో ఏకపక్షంగా రద్దుచేశారు. అది కేవలం అమెరికా, ఇరాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం కాదు. వియన్నాలో 2015 జూలై 14న కుదిరిన ఆ ఒప్పందంపై భద్రతామండలిలోని అయిదు శాశ్వత సభ్య దేశాల(అమెరికా, చైనా, ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్)తో పాటు జర్మనీ, యూరప్ యూనియన్(ఈయూ)లు, ఇటుఇరాన్ సంతకాలు చేశాయి. ఆంక్షలు సడలించటానికి అంగీకరించాయి.ఆ సమయంలో కారాలూ మిరియాలూ నూరిన రిపబ్లికన్‌లు తాము అధికారంలోకొస్తే ఒప్పందాన్ని రద్దు చేస్తామని ప్రకటించారు. ఇజ్రాయెల్ సైతం ఒప్పందాన్ని చారిత్రక తప్పిదంగా అభివర్ణించింది. ట్రంప్ ఏక పక్షంగా ఒప్పందం నుంచి వైదొలగినప్పుడు తమతో ఎందుకు చర్చించలేదని భాగస్వామ్య పక్షాలు ప్రశ్నించాయి. తాము మాత్రం ఆ ఒప్పందానికి కట్టుబడి ఉంటామని ప్రకటించాయి. జో బైడెన్ హయాంలో పాత ఒప్పందానికి ప్రాణప్రతిష్ఠ చేస్తారనుకుంటే సాధ్యపడలేదు.ట్రంప్ తాజా ప్రతిపాదనలో చర్చల ప్రస్తావన ఉన్నా నిజానికది మరిన్ని డిమాండ్లు తమముందుంచి లొంగదీసుకోవటానికేనని ఇరాన్ మత నాయకుడు ఆయతొల్లా అలీ ఖమేనీ చేసిన ప్రకటనను కొట్టిపారేయలేం. ఎందుకంటే ఇరాన్‌లో తమ కీలుబొమ్మ పాలకుడు మహమద్ రెజా పహ్లవీ (ఇరాన్ షా) 1979లో జరిగిన ఇస్లామిక్ విప్లవంలో పదవీచ్యుతుడైనప్పటినుంచీ అమెరికా ఆగ్రహావేశాలతో రగిలిపోయింది. ఆనాటినుంచి కొనసాగిన ఆంక్షల పర్వం ఎడతెరిపి లేకుండా నాలుగున్నర దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉంది.ఎప్పటికప్పుడు కొత్త ఆంక్షలు విధించటం కూడా పరిపాటైంది. 1988లో 290 మందితో వెళ్తున్న ఇరాన్ ప్రయాణికుల విమానాన్ని సైనిక విమానంగా భావించి అమెరికా కూల్చివేసింది. తాను విధించిన ఆంక్షల్ని మరింత విస్తృతం చేయటానికి 2006లో భద్రతామండలిలో తీర్మానం చేయించింది. 2012లో ఈ ఆంక్షలు మరింత కఠినతరం చేశారు. పర్యవసానంగా పసిపిల్లలకు పాలడబ్బాలు, ఔషధాలు మొదలుకొని అనేక నిత్యావసర వస్తువులు దొరక్క ఇరాన్ ప్రజానీకం తల్లడిల్లిపోయారు. అకాల మరణాల సంఖ్య గణనీయంగా పెరిగింది.తన ప్రధాన ఆదాయ వనరైన ముడిచమురు ఎగుమతుల్లో సింహభాగం నిలిచిపోవటంతో... అమె రికా బ్యాంకుల్లోవున్న వేలాదికోట్ల విలువైన బంగారం, నగదు డిపాజిట్ల స్తంభించటంతో ఇరాన్ ఎన్నో అగచాట్లు పడింది. అణ్వాయుధాల విషయంలో ఇరాన్ వాదన సమంజసమైనది. అణు కార్య క్రమంపై కేవలం తమతోనే చర్చిస్తే సరిపోదని, పశ్చిమాసియా దేశాలను సైతం భాగస్వాముల్ని చేయాలని ఆ దేశం మొదటినుంచీ కోరుతోంది. ఆ చర్చ అంతిమంగా ఈ ప్రాంతంలో అణ్వస్త్ర నిషేధానికి తోడ్పడాలని వాదిస్తోంది.గత ఒప్పందం రద్దయ్యాక అమెరికా, ఇరాన్‌లమధ్య పర స్పరం అవిశ్వాసం పెరిగిపోయింది. దాన్ని తొలుత తొలగిస్తే తప్ప అడుగు ముందుకు పడదు. ట్రంప్ తాజా ప్రతిపాదనలోని ముఖ్యాంశాలేమిటో ఎవరికీ తెలియదు. ఒబామా హయాంలో కుదిరిన పాత ఒప్పందం ఇరాన్‌కు అనుకూలంగా ఉన్నదని ట్రంప్ ఆరోపించారు. దాన్ని మరింత పకడ్బందీగా మారుస్తామన్నారు. ఖమేనీ స్పందన స్పష్టంగా ఉంది. తాము కేవలం ఇరాన్ అణు కార్యక్రమానికి పరిమితమై మాట్లాడతామని, ఇతర అంశాలు ఒప్పుకోబోమని చెప్పారు. క్షిపణుల తయారీ వ్యవహారంపై మాట్లాడే ఉద్దేశంతోనే అమెరికా స్వరం మార్చిందని ఆయన అభిప్రాయంలా కనబడుతోంది.సంస్కరణవాది మసూద్ పెజెష్కియాన్ నిరుడు జూన్‌లో ఇరాన్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యాక ఆ దేశం వైఖరి మారింది. అగ్రరాజ్యాలతో చర్చించి 2015 నాటి అణు ఒప్పందం వంటిది కుదుర్చు కోవటానికి తాను సిద్ధమని ఆయన ఇప్పటికే చెప్పారు. అటు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్‌కు మంచి సంబంధాలే వున్నాయి. ఇరాన్‌తో ఒప్పందానికి తన వంతు కృషి చేస్తానని ఇప్పటికే పుతిన్ హామీ ఇచ్చారు. అమెరికా నిఘా వర్గాల అంచనా ప్రకారం ఇరాన్ ఇంకా అణ్వస్త్ర తయారీ స్థాయికి ఎదగలేదు.ట్రంప్ తొలి ఏలుబడి నాటికి పశ్చిమాసియాలో ఇరాన్ దాదాపు ఏకాకి. సౌదీ అరేబి యాతో దానికి ఘర్షణ వాతావరణం ఉండేది. ఇప్పుడలా కాదు. ఇరాన్‌తో దాదాపు పశ్చిమాసియా దేశాలన్నిటికీ మెరుగైన సంబంధాలు ఏర్పడ్డాయి. ప్రపంచ వాణిజ్యాన్ని ఛిద్రం చేస్తున్న యెమెన్‌కు చెందిన హౌతీ మిలిటెంట్లతో ఇరాన్‌కు సాన్నిహిత్యముంది. అందువల్ల ఇరాన్‌తో నిజంగా ఒప్పందం కుదిరితే అది ప్రపంచ శాంతికి దోహదపడుతుంది. అయితే ఇరాన్‌నుంచి ఆశించే ఎలాంటి ఆచరణైనా ఇజ్రాయెల్‌కు కూడా వర్తింపజే సినప్పుడే ఇదంతా సాధ్యమవుతుంది. కాని పక్షంలో ఈ సమస్య రావణకాష్టంలా రగులుతూనే ఉంటుంది.

## ఈ సరిహద్దులు చాలా స్పెషల్ గురూ..

# గీత దాటితే దేశం మారుతుంది


దేశాలను కలిపే అపురూప దృశ్యాలు

ప్రపంచంలోని కొన్ని చిత్రమైన సరిహద్దులు

ఒకే ఊరు, రెండు దేశాలు..

ఇళ్లలోనే దేశాలు మారిపోయే పరిస్థితి

అమెరికా-కెనడా మధ్య లైబ్రరీలోనే అంతర్జాతీయ సరిహద్దు






దేశాల మధ్య ఉండే సరిహద్దులు సాధారణంగా విభజనకూ, నియంత్రణకూ చిహ్నాలుగా కనిపిస్తాయి. కానీ కొన్ని సరిహద్దులు ఇందుకు మాత్రం రెండు ప్రాంతాల మధ్య సాంస్కృతిక వారధులుగా, విభిన్న అనుభూతులను పంచుతూ ఆశ్చర్యపరుస్తాయి. కేవలం మ్యాప్‌లోని గీతలు మాత్రమే కాకుండా మానవ సంబంధాలను, చారిత్రక అనుబంధాలను ప్రతిబింబిస్తాయి.

ఇటు ఛాయ్.. అటు మోమోలు (భారత్-నేపాల్)..

భారతదేశం-నేపాల్ మధ్య ఉత్తరాఖండ్‌లోని ధార్చులా, నేపాల్‌లోని ధార్చులా పట్టణాలు కాళీ నదికి ఇరువైపులా విస్తరించి ఉన్నాయి. ఒకే పేరుతో రెండు దేశాల్లో ఉన్న ఈ ప్రాంతం, సరిహద్దు ఉన్నప్పటికీ ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని చూపుతుంది. ఇక్కడ ప్రజలు పాస్‌పోర్ట్ తనిఖీలు లేకుండానే స్వేచ్ఛగా అటూఇటూ రాకపోకలు సాగిస్తుంటారు. ఒకవైపు భారతీయ ఛాయ్ దొరికితే, మరికొన్ని అడుగుల దూరంలో నేపాలీ




మోమోలు రుచి చూడవచ్చు.

ఇళ్ల మధ్యలో దేశాలు మారిపోతాయ్ (బెల్జియం-నెదర్లాండ్స్)..

బార్లే పట్టణం పరిస్థితి మరీ విచిత్రంగా ఉంటుంది. ఇక్కడ సరిహద్దు రేఖలు వీధుల మధ్య నుంచే కాకుండా, కొన్ని ఇళ్ల మధ్యలోంచి కూడా వెళ్తాయి. ఒకే ఇంట్లో ఉంటూనే రెండు దేశాల పౌరసత్వం కలిగి ఉండటం ఇక్కడి ప్రత్యేకత.



లైబ్రరీలో రెండు దేశాల సరిహద్దు (అమెరికా-కెనడా)..

అమెరికాలోని డెర్బీ లైన్, కెనడాలోని స్టాన్‌స్టెడ్ పట్టణాల మధ్య సరిహద్దు ఒక పబ్లిక్ లైబ్రరీ గుండా వెళుతుంది. ఇది ప్రపంచంలోనే అత్యంత శాంతియుతమైన, విలక్షణమైన సరిహద్దుల్లో ఒకటిగా నిలుస్తుంది.

దేశాలు మాత్రమే వేరు (భారత్-మయన్మార్)..



మణిపూర్‌లోని మోరే వద్ద భారతదేశం-మయన్మార్ సరిహద్దు రెండు దేశాల సంస్కృతుల మేళవింపునకు అద్దం పడుతుంది. ఇక్కడ స్థానిక ప్రజలు ఒకే రకమైన వస్త్రధారణ, ఆహారపు అలవాట్లు పంచుకుంటూ, భాషాపరమైన సారూప్యతలతో కలిసిమెలిసి జీవిస్తారు. ఇలాంటి సరిహద్దులు దేశాలను భౌగోళికంగా విడదీసినా, ప్రజల మధ్య సత్సంబంధాలను పెంపొందిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

# ఫేక్ సర్టిఫికెట్‌తో 50కి పైగా గుండె ఆపరేషన్లు చేసిన ఎంబీబీఎస్ డాక్టర్!


ఫరీదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో నకిలీ కార్డియాలజిస్ట్ బాగోతం

ఎనిమిది నెలల పాటు కొనసాగిన వైద్యుడి మోసం

కొందరు రోగులకు తీవ్ర అనారోగ్యం.. మరికొందరి మృతి

మరో కార్డియాలజిస్ట్ రిజిస్ట్రేషన్ నంబర్‌తో మోసపూరిత చర్యలు

నకిలీ పత్రాలు బయటపడటంతో ఆసుపత్రి నుంచి తొలగింపు



ఢిల్లీ: హర్యానాలోని ఫరీదాబాద్‌లో వైద్యరంగంలోనే అత్యంత దారుణమైన మోసం ఒకటి వెలుగులోకి వచ్చింది. కేవలం ఎంబీబీఎస్ డిగ్రీ మాత్రమే ఉన్న ఒక వైద్యుడు ఏకంగా కార్డియాలజిస్ట్‌గా నటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో 50కి పైగా గుండె సంబంధిత శస్త్రచికిత్సలు చేసిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఫరీదాబాద్‌లోని బాద్‌షా ఖాన్ సివిల్ ఆసుపత్రిలో డాక్టర్ పంకజ్ మోహన్ శర్మ అనే వ్యక్తి ఈ దారుణానికి పాల్పడ్డాడు. సుమారు ఎనిమిది నెలలకు పైగా కార్డియాలజిస్ట్‌గా చలామణి అవుతూ గుండె జబ్బులతో బాధపడుతున్న రోగులకు శస్త్రచికిత్సలు నిర్వహించాడు. వాస్తవానికి అతడికి ఎంబీబీఎస్ పట్టా మాత్రమే ఉంది. గుండె వంటి కీలకమైన అవయవాలకు సంబంధించిన సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయడానికి అతనికి ఎలాంటి అధికారిక అర్హత లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నకిలీ వైద్యుడు, ప్రస్తుతం ప్రాక్టీస్‌లో ఉన్న మరో నిజమైన కార్డియాలజిస్ట్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను ఉపయోగించి ఈ మోసానికి పాల్పడినట్లు విచారణలో తేలింది. అతడితో సర్జరీ చేయించుకున్న అనేక మంది రోగులు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నారని, వారిలో కొందరు మరణించినట్లు కూడా సమాచారం.

మోసం బయటపడిందిలా..

ఈ దారుణం ఒక రోగి ద్వారానే వెలుగులోకి వచ్చింది. డాక్టర్ శర్మ చేతిలో చికిత్స పొందిన ఒక రోగి, అనుమానంతో అసలు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన కార్డియాలజిస్ట్‌ను సంప్రదించడంతో విషయం బయటపడింది. దీనితో ఆసుపత్రి యాజమాన్యం అంతర్గత విచారణ చేపట్టింది. విచారణలో డాక్టర్ పంకజ్ మోహన్ శర్మ సమర్పించిన పత్రాలు నకిలీవని తేలింది.

### వైద్యుడి తొలగింపు

నకిలీ పత్రాలతో మోసం చేసినట్లు నిర్ధారణ కావడంతో ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ పంకజ్ మోహన్ శర్మను తక్షణమే విధుల నుంచి తొలగించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కీలకమైన గుండె ఆపరేషన్లు చేయడానికి అతనికి ఎలాంటి అధికారం లేదని, ఇది చాలా తీవ్రమైన నేరమని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది.

# ఐపీవో బాటలో లలితా జువెలరీ.. రూ.1700 కోట్ల సమీకరణకు ప్రణాళిక

పబ్లిక్ ఇష్యూకు లలితా జువెలరీ మార్ట్ సన్నాహాలు

ప్రమోటర్ కిరణ్ కుమార్ జైన్ షేర్ల విక్రయం

కొత్తగా 12 స్టోర్ల ఏర్పాటుకు నిధుల వినియోగం

ఎన్ఎస్ఈ, బీఎస్ఈలలో షేర్ల లిస్టింగ్




ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ లలితా జువెలరీ మార్ట్ త్వరలోనే పబ్లిక్ ఇష్యూకు (ఐపీవో) వచ్చేందుకు సిద్ధమవుతోంది. దీని ద్వారా సుమారు రూ.1700 కోట్లు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించిన ప్రాథమిక పత్రాలను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. సమీకరించదలచిన మొత్తంలో రూ.1200 కోట్ల విలువైన తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయాలని లలితా జువెలరీ ప్రతిపాదించింది. దీనికి అదనంగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో సంస్థ ప్రమోటర్ అయిన కిరణ్ కుమార్ జైన్ తన వాటా నుంచి రూ.500 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. చెన్నై కేంద్రంగా



కార్యకలాపాలు సాగిస్తున్న లలితా జువెలరీకి దక్షిణ భారతదేశంలోని పలు నగరాల్లో మొత్తం 56 రిటైల్ విక్రయశాలలు ఉన్నాయి. 2022-24 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో సంస్థ ఆదాయాల్లో ఏటా సగటున 43.62 శాతం వృద్ధి నమోదైనట్లు తెలుస్తోంది. అయితే, సంస్థకు కొంత రుణ భారం కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ఐపీవో ద్వారా లభించే నిధులను ప్రధానంగా వ్యాపార విస్తరణకు ఉపయోగించనున్నారు. కొత్తగా 12 స్టోర్లను ఏర్పాటు చేయడంతో పాటు ఇతర కార్పొరేట్ అవసరాలకు కూడా ఈ నిధులను కేటాయించనున్నారు. ఐపీవో ప్రక్రియ పూర్తయిన తర్వాత సంస్థ ఈక్విటీ షేర్లను ఎన్ఎస్ఈ (జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్), బీఎస్ఈ (బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్)లలో నమోదు చేయిస్తారు.

ఈ పబ్లిక్ ఇష్యూకు ఆనంద్ రాఠీ అడ్వైజర్స్, ఈక్విరస్ కేపిటల్ సంస్థలు లీడ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి. ఎంయూఎఫ్‌జీ ఇన్‌టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఐపీఓకు రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తుంది. ఇప్పటికే భారత స్టాక్ మార్కెట్లో టైటాన్ ఇండియా, కళ్యాణ్ జువెలర్స్, పీసీ జువెలర్స్, పీఎన్ గాడ్గిల్ జువెలర్స్, తంగమలై, త్రిభోవన్‌దాస్ భీమ్‌జీ జవేరి (టీబీజడ్) వంటి పలు ఆభరణాల విక్రయ సంస్థలు లిస్టయి ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు లలితా జువెలరీ కూడా ఈ జాబితాలో చేరనుంది.

# 2026 టీ20 ప్రపంచకప్‌కు భారత జట్టు కూర్పుపై ఉత్కంఠ..

## సూర్య కెప్టెన్సీలో యువతకు పెద్దపీట?







- వచ్చే ఏడాది భారత్, శ్రీలంక ఆతిథ్యంలో టీ20 ప్రపంచకప్
- సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో టైటిల్ నిలబెట్టుకోవడమే లక్ష్యం
- గిల్, జైస్వాల్ తిరిగి జట్టులోకి... అభిషేక్ శర్మ నిలకడైన ప్రదర్శన
- మిడిలార్డర్‌లో తిలక్ వర్మ, శ్రేయస్ అయ్యర్‌లకు చోటు ఖాయం
- సంజూ శాంసన్ ప్రధాన వికెట్ కీపర్... రెండో స్లాట్ కోసం పోటీ
- పాండ్యా, అక్షర్, కుల్దీప్, వరుణ్ ఎంపిక లాంఛనమే
- బుమ్రా, అర్ష్‌దీప్‌తో పాటు మూడో పేసర్‌గా హర్షిత్ రాణాకు అవకాశం

వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న టీ20 ప్రపంచకప్‌నకు ఇప్పటినుంచే రంగం సిద్ధమవుతోంది. 2024 టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత రోహిత్ శర్మ రిటైర్మెంట్‌తో, కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత జట్టు అద్భుత విజయాలతో దూసుకుపోతోంది. ఇప్పటివరకు ఆడిన 15 మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలో 2026 మెగా టోర్నీలో టైటిల్ నిలబెట్టుకోవడమే లక్ష్యంగా టీమిండియా వ్యూహరచన చేస్తోంది. 2025 ఐపీఎల్ ప్రదర్శన, కొందరు ఆటగాళ్లకు జాతీయ జట్టులోకి రావడానికి చివరి అవకాశంగా నిలిచింది.

### ఓపెనర్లుగా గిల్, జైస్వాల్... ఆకట్టుకుంటున్న అభిషేక్

గత ఏడాది టెస్ట్ క్రికెట్, ఆ తర్వాత జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీపై దృష్టి సారించడం వల్ల పొట్టి ఫార్మాట్‌కు దూరమైన శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఐపీఎల్‌లో వీరిద్దరూ బ్యాటింగ్‌లో అదరగొట్టారు. ఇటీవలే భారత టెస్ట్ జట్టు కెప్టెన్‌గా నియమితుడైన గిల్.. శ్రీలంకతో జరిగిన చివరి టీ20 సిరీస్‌లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. దీంతో, సూర్యకుమార్‌కు డిప్యూటీగా గిల్‌ను ఎంపిక చేసినా ఆశ్చర్యపోనవసరం లేదు. మరోవైపు, భారత జట్టులోకి అరంగేట్రం చేసినప్పటి నుంచి అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న అభిషేక్ శర్మ, ఇంగ్లండ్‌తో జరిగిన గత టీ20 మ్యాచ్‌లో కేవలం 37 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. అతని లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలింగ్ కూడా జట్టుకు అదనపు బలం చేకూర్చనుంది.

### మిడిలార్డర్‌లో తిలక్, శ్రేయస్ స్థానాలు పదిలం

మిడిలార్డర్ విషయానికొస్తే దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో వరుసగా రెండు సెంచరీలు, ఆ తర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో క్లిష్టమైన పరిస్థితుల్లో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మ స్థానానికి ఎలాంటి ఢోకా లేదు. ఇక, డిసెంబర్ 2023 తర్వాత భారత జట్టు తరఫున టీ20 మ్యాచ్ ఆడకపోయినప్పటికీ, 2025 ఐపీఎల్‌లో 604 పరుగులు చేసి శ్రేయస్ అయ్యర్ సత్తా చాటాడు. అంతేకాకుండా, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో టీమిండియా తరఫున టాప్ స్కోరర్‌గా నిలవడం అతన్ని విస్మరించలేని శక్తిగా మార్చింది. శ్రేయస్ నాయకత్వ పటిమ కూడా జట్టుకు ఉపయోగపడే అవకాశం ఉంది.

### వికెట్ కీపర్‌గా సంజూ... రెండో స్థానానికి పోటీ

వికెట్ కీపర్ బ్యాటర్ల విషయానికొస్తే.. 2024లో మూడు సెంచరీలు సాధించిన సంజూ శాంసన్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. అయితే, రిషభ్ పంత్ ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో రెండో వికెట్ కీపర్ స్థానం కోసం పోటీ నెలకొంది. టాప్ ఆర్డర్‌లో ఇప్పటికే చాలా మంది ఆటగాళ్లు ఉండటంతో, లోయర్ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయగల ఆటగాడి కోసం జట్టు యాజమాన్యం చూస్తోంది. ఈ క్రమంలో కేఎల్ రాహుల్‌కు జట్టులో చోటు కష్టంగా మారింది. దీంతో, జితేశ్ శర్మ, ధ్రువ్ జురెల్ మధ్యే రెండో వికెట్ కీపర్ స్థానానికి ప్రధాన పోటీ నెలకొంది. 2025 ఐపీఎల్‌లో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించిన జితేశ్ శర్మకే ఎక్కువ అవకాశాలున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఆల్‌రౌండర్లు, స్పిన్నర్లు వీరే

ఆల్‌రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌ల ఎంపిక లాంఛనప్రాయమే. వీరిద్దరూ భారత జట్టులో అత్యంత కీలకమైన ఆటగాళ్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే, స్టార్ స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి కూడా జట్టులో స్థానం సంపాదించుకోవడం ఖాయం.

2024 టీ20 ప్రపంచకప్ విజయంలో భారత పేస్ దళానికి నాయకత్వం వహించిన జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ 2026లోనూ టైటిల్ నిలబెట్టుకోవడంలో కీలక పాత్ర పోషించనున్నారు. వీరిద్దరితో పాటు మూడో పేసర్ స్థానం కోసం హర్షిత్ రాణా ముందున్నాడు. బంతిని బలంగా నేలకు కొట్టే ప్రత్యేక నైపుణ్యం (హిట్ ది డెక్ బౌలర్)తో పాటు, బ్యాటింగ్ కూడా చేయగల సామర్థ్యం హర్షిత్‌కు అదనపు బలం. అతనిపై జట్టు యాజమాన్యానికి పూర్తి నమ్మకం ఉందని తెలుస్తోంది. ఒకవేళ, ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో మాదిరిగా ఒకే ఒక స్పెషలిస్ట్ పేసర్‌తో బరిలోకి దిగాలని జట్టు భావిస్తే, ఆల్‌రౌండ్ ఆప్షన్లను పెంచుకోవడానికి నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, లేదా శివమ్ దూబేలలో ఒకరికి అవకాశం దక్కవచ్చు. ఈ మెగా టోర్నీకి ముందు (ఆసియా కప్ జరగకపోతే) భారత జట్టు కనీసం 18 టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. కాబట్టి, కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌లకు వివిధ కాంబినేషన్లను ప్రయత్నించి, సరైన జట్టును ఎంపిక చేయడానికి తగినంత సమయం ఉంది.

# కాఫీ తాగే మహిళలకు శుభవార్త!



- కాఫీ తాగే మహిళలు ఆరోగ్యంగా, ఎక్కువ కాలం జీవించే అవకాశం
- హార్వర్డ్, టొరంటో విశ్వవిద్యాలయాల అధ్యయనంలో వెల్లడి
- రోజుకు కనీసం 3 నుంచి 5 చిన్న కప్పుల కాఫీతో ప్రయోజనాలు
- టీ, ఇతర కెఫినేటెడ్ పానీయాలతో పెద్దగా లాభం లేదని పరిశోధకుల వెల్లడి
- అతిగా కాఫీ తాగడం వల్ల దుష్ప్రభావాలు తప్పవని నిపుణుల హెచ్చరిక
- ఆరోగ్యానికి కాఫీతో పాటు మంచి జీవనశైలి కూడా అత్యవసరం

కాఫీ ప్రియులకు, ముఖ్యంగా మహిళలకు ఇది నిజంగా ఓ శుభవార్త! రోజూ మీరు ఆస్వాదించే కమ్మని కాఫీ కేవలం నిద్రమత్తు వదిలించడమే కాదు, మీ ఆయురారోగ్యాలను పెంపొందించి, ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి బాటలు వేస్తుందని తాజా అధ్యయనం ఒకటి సూచిస్తోంది. హార్వర్డ్ టీ.హెచ్. చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ మరియు టొరంటో విశ్వవిద్యాలయ పరిశోధకులు సంయుక్తంగా నిర్వహించిన ఈ అధ్యయనం, మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యంపై కాఫీ సానుకూల ప్రభావాన్ని చూపుతుందని వెల్లడించింది.

### అధ్యయన వివరాలు, ముఖ్య ఫలితాలు



సుమారు 47,513 మంది మహిళల ఆహారపు అలవాట్లు, ఆరోగ్యంపై 30 ఏళ్ల పాటు సేకరించిన డేటాను విశ్లేషించిన ఈ అధ్యయనం పలు ఆసక్తికర విషయాలను వెలుగులోకి తెచ్చింది. ముఖ్యంగా, మధ్యవయసులో కాఫీని రోజూ సేవించే మహిళలు, వృద్ధాప్యంలో కూడా ఆరోగ్యంగా జీవించే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని తేలింది. రోజుకు కనీసం 3 నుంచి 5 చిన్న కప్పుల (అనగా సుమారు 2.5 ప్రామాణిక కప్పులు లేదా 315 మిల్లీగ్రాముల కెఫిన్) కాఫీ తాగే మహిళల్లో చెప్పుకోదగ్గ ప్రయోజనాలు కనిపించాయని పరిశోధకులు తెలిపారు. "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం" అంటే 70 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసు వరకు జీవించడం, 11 ప్రధాన దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి, మంచి శారీరక పనితీరు, ఉత్తమ మానసిక ఆరోగ్యం, ఎటువంటి జ్ఞానపరమైన లోపాలు లేకపోవడం వంటి అంశాలను ఈ అధ్యయనంలో పరిగణించారు.

### ఇతర పానీయాలతో పోలిక

ఆశ్చర్యకరంగా, టీ లేదా ఇతర కెఫినేటెడ్ పానీయాల వల్ల ఆరోగ్యకరమైన వృద్ధాప్యంపై అంతగా సానుకూల ప్రభావం కనిపించలేదని ఈ అధ్యయనం పేర్కొంది. మరోవైపు, కెఫిన్ ఉన్నప్పటికీ, కోలా వంటి చక్కెర పానీయాలు ఆరోగ్యానికి హానికరం కావచ్చని కూడా పరిశోధకులు కనుగొన్నారు. కాఫీలో ఉండే ప్రత్యేక బయోయాక్టివ్ సమ్మేళనాలు ఈ ఆరోగ్య ప్రయోజనాలకు కారణం కావచ్చని వారు అభిప్రాయపడ్డారు. అయితే, ఈ అధ్యయన ఫలితాలు ఇంకా నిపుణుల సమీక్ష (పీర్-రివ్యూ) పొందాల్సి ఉందని గమనించాలి.

### నిపుణుల సూచనలు, హెచ్చరికలు

ఢిల్లీకి చెందిన పోషకాహార నిపుణురాలు డాక్టర్ సమీక్షా కల్రా మాట్లాడుతూ, "రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగడం వల్ల కాలేయ క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు, డిప్రెషన్ వంటి అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. అయితే, మోతాదుకు మించి తీసుకుంటే ఆందోళన, నిద్రలేమి, జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు" అని హెచ్చరించారు. కాఫీ వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ, అది మాత్రమే సంపూర్ణ ఆరోగ్యానికి గీటురాయి కాదని గుర్తుంచుకోవాలి. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, తగినంత నిద్ర, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అత్యంత ఆవశ్యకమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. కాబట్టి, కాఫీని మితంగా ఆస్వాదిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తే, మహిళలు దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించవచ్చు.



# ఆ కార్ల తయారీ నిలిపివేసిన మారుతి సుజుకి!




- చైనా రేర్ ఎర్త్ ఆంక్షలతో సుజుకి స్విఫ్ట్ ఉత్పత్తికి బ్రేక్
- మే 26 నుంచి జూన్ 6 వరకు స్విఫ్ట్ తయారీ నిలిపివేత
- విడిభాగాల కొరతే ఉత్పత్తి ఆగిపోవడానికి కారణం
- పలు దేశాల ఆటో, ఏరోస్పేస్ రంగాలపై చైనా నిర్ణయ ప్రభావం

జపాన్‌కు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ సుజుకి మోటార్, తమ పాప్యులర్ మోడల్ అయిన స్విఫ్ట్ కారు ఉత్పత్తిని తాత్కాలికంగా నిలిపివేసింది. చైనా ప్రభుత్వం రేర్ ఎర్త్ (అరుదైన మృత్తికలు) పదార్థాల ఎగుమతులపై ఆంక్షలు విధించడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ ఆంక్షల వల్ల అవసరమైన విడిభాగాలు లభించకపోవడంతో సుజుకి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. చైనా రేర్ ఎర్త్స్ ఎగుమతులపై విధించిన ఆంక్షల వల్ల ప్రభావితమైన తొలి జపనీస్ ఆటోమొబైల్ కంపెనీ సుజుకి కావడం గమనార్హం. స్విఫ్ట్ సబ్‌కాంపాక్ట్ మోడల్ (స్విఫ్ట్ స్పోర్ట్ మినహా) ఉత్పత్తిని మే 26 నుంచి జూన్ 6 వరకు నిలిపివేస్తున్నట్లు కంపెనీ గతంలోనే ప్రకటించింది. విడిభాగాల కొరత కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లో పేర్కొన్నప్పటికీ, ఆ కొరతకు దారితీసిన కారణాలను సుజుకి అధికారికంగా వెల్లడించలేదు. ఈ ఉత్పత్తి నిలిపివేతకు సంబంధించిన కారణాలపై వ్యాఖ్యానించడానికి కంపెనీ ప్రతినిధి నిరాకరించినట్లు తెలిసింది. ఈ వార్తను తొలుత నిక్కీ బిజినెస్ డైలీ పత్రిక ప్రచురించింది.

### చైనా ఆంక్షలు - ప్రపంచ ప్రభావం

గత ఏప్రిల్ నెలలో చైనా ప్రభుత్వం అనేక రకాల రేర్ ఎర్త్ పదార్థాలు, వాటితో ముడిపడిన అయస్కాంతాల ఎగుమతులను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఆటోమొబైల్ తయారీ సంస్థలు, ఏరోస్పేస్ కంపెనీలు, సెమీకండక్టర్ల తయారీదారులు, సైనిక కాంట్రాక్టర్ల సరఫరా వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ రేర్ ఎర్త్ పదార్థాలు అనేక కీలకమైన ఎలక్ట్రానిక్, మాగ్నెటిక్ భాగాల తయారీలో అత్యంత అవసరం.

చైనా ఆంక్షల కారణంగా కొన్ని యూరోపియన్ ఆటో విడిభాగాల తయారీ ప్లాంట్లు కూడా ఇప్పటికే తమ ఉత్పత్తిని నిలిపివేశాయి. ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్-బెంజ్ సైతం రేర్ ఎర్త్స్ కొరతను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు సమాచారం. చైనా తీసుకున్న ఈ నిర్ణయం అంతర్జాతీయంగా అనేక పరిశ్రమలను సరఫరా సమస్యల్లోకి నెట్టింది.

## రెండు నెలలు బ్యాట్ టచ్ చేయలేదు..

# వింతగా అన్పించింది



వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్‌కు సమయం అసన్నమవుతోంది. జూన్ 11 నుంచి 15 వరకు ప్రతిష్ఠాత్మక లార్డ్స్‌లో జరగనున్న తుది పోరులో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు అమీతుమీ తెల్చుకోనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి రెండోసారి ఛాంపియన్‌గా నిలవాలని ఆస్ట్రేలియా భావిస్తుంటే.. మరోవైపు దక్షిణాఫ్రికా తొలి ఐసీసీ టైటిల్‌ను సొంతం చేసుకోవాలని భాస్తోంది. ఇప్పటికే లండన్‌కు చేరుకున్న ఇరు జట్లు ప్రాక్టీస్‌లో మునిగి తేలుతున్నాయి. ఇక ఫైనల్ పోరుకు ముందు తన ప్రాక్టీస్‌పై ఆసీస్ స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రెండు నెలల పాటు కనీసం బ్యాట్‌ను కూడా తను టచ్ చేయలేదని స్మిత్ చెప్పుకొచ్చాడు. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో సెమీఫైనల్లో ఆసీస్ ఓటమి తర్వాత.. స్మిత్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించి అందరికి షాకిచ్చాడు. ఆ తర్వాత తన సహచర ఆటగాళ్లు కొంతమంది ఐపీఎల్‌లో పాల్గొంటే.. మరి కొంతమంది డొమాస్టిక్ క్రికెట్‌లో ఆడారు. కానీ స్మిత్ మాత్రం న్యూయర్క్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకున్నాడు. తన తుంటి గాయంపై ట్రైనర్‌తో కలిసి పనిచేశాడు. "నేను సాధరణంగా ఇంటిలో ఖాళీగా ఉంటే షాడో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూనే ఉంటాను. కానీ ఈసారి మాత్రం అందుకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. అందుకే న్యూయర్క్‌కు వెళ్లిపోయాను. నేను ఇక్కడికి వచ్చి ప్రాక్టీస్‌లో తొలి షాట్ ఆడేంతవరకు కనీసం బ్యాట్‌ను కూడా టచ్ చేయలేదు. చాలా రోజులు తర్వాత బ్యాట్ పట్టుకుంటే చాలా కొత్తగా అన్పించింది. రెండు ప్రాక్టీస్ సెషన్ల తర్వాత నా లయను తిరిగి నేను అందుకున్నాను. ఇప్పుడు అంతా బాగానే ఉంది. ప్రస్తుతం ఫిట్‌నెస్ పరంగా కూడా ఎటువంటి సమస్యలు లేవు. 2014లో ఎలా ఉన్నానో ఇప్పుడు కూడా అలానే ఉన్నాను. తుంటి గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాను. ఇప్పుడు తిరిగి స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేసేందుకు సిద్దంగా ఉన్నాను. నేను ఇప్పటికీ ఓపెనర్‌గా రాణించగలనని భావిస్తున్నాను. కానీ నేను ఆడిన గత నాలుగు మ్యాచ్‌లలో అంత మెరుగ్గా రాణించలేకపోయాను. ఈ రోజుల్లో టాప్-4లో బ్యాటింగ్ చేసే ఎవరైనా ఓపెనర్‌గా రాణించగలరు" అని స్మిత్ ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com
మంగళవారం - 10 - జూన్ - 2025

# సినిమా చిత్రం

## మొదలైన తాండవం






అఖండ 2' అప్డేట్‌తో పాటు NBK111..

నందమూరి బాలకృష్ణ 'అఖండ' తాండవం మొదలైంది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా నటిస్తున్న 'అఖండ 2' నుంచి తాజాగా అప్డేట్ ప్రకటించారు. జూన్ 9న సాయిత్రం 6.03గంటలకు టీజర్ విడుదల చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీలో సంయుక్తా మేనన్, ఆది పినిశెట్టి తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం తమన్ అందిస్తున్నారు. తాజాగా దర్శకుడు గోపీచంద్ మలినేని కూడా బాలయ్యతో సినిమా ప్రకటించాడు NBK111పేరుతో ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. 2021లో విడుదలైన అఖండ చిత్రానికి సీక్వెల్‌గా పార్ట్ 2ను తెరకెక్కించారు. ఈ ఏడాది దసరా సందర్భంగా సెప్టెంబర్ 25న ఈ చిత్రం విడుదల కానుంది. అయితే, అదేరోజున పవన్ కల్యాణ్ ఓజీ సినిమా కూడా రానుంది. ఈ క్రమంలో తాజాగా విడుదల చేసిన అఖండ2 పోస్టర్‌లో రిలీజ్ డేట్ ప్రకటించలేదు. దసరా బరిలో ఈ రెండు పోటీలో ఉంటాయా..? అనే విషయం తెలియాలంటే అఖండ2 టీజర్‌తో ఒక ?క్లారిటీ వచ్చేస్తుంది. బాలయ్య- బోయపాటి కాంబినేషన్‌లో తెరకెక్కిన సింహా, లెజెండ్, అఖండ ఘన విజయాన్ని సొంతం చేసుకున్నాయి. అందుకే ఈ మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.




## రహస్య శక్తులతో 'శంబాల' టీజర్

: తెలుగు సినిమాల్లో విభిన్న కంటెంట్‌కు ఎల్లప్పుడూ మంచి ఆదరణ ఉంటుంది. ఇక ఈసారి యువ హీరో ఆది సాయి కుమార్ కూడా అదే తరహాలో విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్' అనే సినిమాను ఎనౌన్స్ చేసినప్పుడే మంచి పాజిటివ్ వైబ్ క్రియేట్ చేసింది. ఇక టైటిల్‌కి తగినట్లుగానే టీజర్ తో మరింత హైప్ క్రియేట్ చేశారు. మిస్టరీ, మేజిక్, మరియు మానవ విపత్తుల సన్నివేశాలతో టీజర్ హైలెట్ అయ్యింది. యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇక యంగ్ హీరో ఆది సాయికుమార్‌కు ఇది పూర్తిగా డిఫరెంట్ అవతార్ అనే చెప్పాలి. ఇప్పటి వరకూ అతనిలో చూడని లుక్, యాక్షన్ మరియు ఇంటెన్సిటీ ఈ టీజర్‌తో బయటకు వచ్చింది. ఇందులో మొదట వినిపించిన వాయిస్ ఓవర్ "ఈ విశ్వంలో అంతు పట్టని రహస్యాలెన్నో ఉన్నాయి" అనే లైనే సినిమాపై ఆసక్తిని కలిగించేసింది. "పంచభూతాల్ని శాసించగల శక్తి" అనే డైలాగ్స్ తో కథలో ఉన్న గంభీరతను తెలియజేస్తోంది. శాస్త్రానికి మించిన శక్తులను గుర్తించే ప్రయత్నంగా ఈ కథ ఉందనిపిస్తోంది. టీజర్‌లో చూపించిన విజువల్స్ నిజంగా కొత్తగా ఉన్నాయి. ప్రవీణ్ కె. బంగారి సినిమాటోగ్రఫీకి టాప్ లెవెల్ అనిపించేంత స్థాయిలో బిజీ నైరేటివ్‌ని బలంగా అందించాయి. మరోవైపు శ్రీచరణ్ పాకాల అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు బూస్ట్ ఇచ్చింది. విజువల్ ట్రీట్‌తో పాటుగా ఆడియో వాతావరణం కూడా అదిరిపోయేలా ఉంది. కథలో ఊరి మీద పడిన ఒక ఉల్క రూప శక్తి కారణంగా ప్రజలు చనిపోవడం, మానసికంగా ఇబ్బంది పడడం వంటి అంశాలు కథలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇది కేవలం హారర్ కాదు... సైంటిఫిక్ థ్రిల్లర్ కూడా కాదనిపిస్తోంది. పునరాగమనం ఇది రెండు కోణాల్లో నడిచే మిస్టిక్ డ్రామా అని అనిపిస్తోంది. ఆ శక్తిని ఛేదించేందుకు వచ్చిన హీరో పాత్రలో ఆది సాయి కుమార్ కొత్తగా కనిపించాడు. సీరియస్ పోలీస్ లుక్కులో నటనలో కొత్త లేయర్స్‌ని టచ్ చేశాడు. ఇంతవరకూ ఫ్యామిలీ డ్రామా, కమర్షియల్ ఫార్ములాల్లో కనిపించిన ఆది... ఇప్పుడు మిస్టరీ థ్రిల్లర్‌కి తగ్గ యాక్టింగ్ స్కోప్ ఉన్న పాత్రలో మెప్పించనున్నాడన్న నమ్మకం కలుగుతోంది. టీజర్‌లో విలన్స్, మిస్టిక్ ఎలిమెంట్స్, భయానక వాతావరణం అన్నీ పర్ఫెక్ట్ గా బ్యాలెన్స్ అయి ఉన్నాయి. ఈ రోజుల్లో ఆడియెన్స్ రేంజ్ కు తగ్గ స్కేల్‌కు తగిన సినిమాగా శంభాలా నిలవబోతుందన్న ఆశ ఉత్పన్నమవుతోంది. ఈ టీజర్‌కు వచ్చిన స్పందన చూస్తే సినిమా మీద బజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. ఇదివరకే మేకింగ్ వీడియోలతో అంచనాలు పెంచిన చిత్రబృందం, ఇప్పుడు టీజర్‌తో మరింత క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. ఇక త్వరలోనే సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ రానున్నాయి.




## అందాల రాశి అనడంలో సందేహమా?




టాలీవుడ్‌లో దశాబ్ద కాలం క్రితం 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఇండస్ట్రీలో అడుగు పెట్టిన సమయంలో కాస్త చబ్బీగా కనిపించిన రాశి ఖన్నా ఇప్పుడు మాత్రం సన్నగా నాజూకుగా కనిపిస్తుంది. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు రెగ్యులర్‌గా షేర్ చేస్తోంది. సన్నగా నాజూకుగా ఉన్న రాశి ఖన్నా ఫోటోలు ఈ మధ్య కాలంలో వైరల్ అవుతూ ఉన్నాయి. ప్రస్తుతం టాలీవుడ్‌లో కంటే కోలీవుడ్, బాలీవుడ్‌లో ఎక్కువ బిజీగా ఉంటుంది. దాదాపు మూడు ఏళ్ల తర్వాత హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు దూరంగా ఉన్న రాశి ఖన్నా తెలుగులో రీ ఎంట్రీకి సిద్ధం అయింది. రాశి ఖన్నా హీరోయిన్‌గా తెలుసు కదా అనే సినిమాతో రాబోతుంది. నిహారిక నాగ చైతన్య హీరోగా వచ్చిన థాంక్యూ సినిమాలో రాశి ఖన్నా చివరగా తెలుగు తెరపై కనిపించింది. మళ్లీ ఇన్నాళ్లకు సిద్దు జొన్నలగడ్డ హీరోగా రూపొందిన సినిమాలో ఈమె హీరోయిన్‌గా కనిపించబోతుంది. హీరోయిన్‌గా రాశి ఖన్నాతో పాటు 'తెలుసు కదా' సినిమాలో కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి సైతం హీరోయిన్‌గా నటించింది. సిద్దు సినిమాలంటే యూత్‌లో మంచి బజ్ ఉంటుంది. అలాంటి హీరోకు జోడీగా నటించడం ద్వారా రాశి ఖన్నా మరోసారి టాలీవుడ్‌లో బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో రాశి ఖన్నా తాజాగా షేర్ చేసిన ఫోటోల గురించి ఆమె ఫాలోవర్స్‌తో పాటు మీడియా వర్గాల వారు, అభిమానులు తెగ ముచ్చటించుకుంటున్నారు. బ్లాక్ డ్రెస్‌లో స్కిన్ షో చేసిన రాశి ఖన్నా అందాల ఆరబోతకు అభిమానులు ఫిదా అవుతున్నారు.

ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చి దశాబ్ద కాలం దాటింది. అయినా కూడా ఈమె అందం ఏమాత్రం తగ్గలేదు. పైగా ఈమె రోజు రోజుకు మరింత అందంగా కనిపిస్తుంది అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. థైస్ అందాలతో మతి పోగొడుతున్న ముద్దుగుమ్మ రాశి ఖన్నా ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో రాశి ఖన్నా ఇలా అందంగా కనిపిస్తున్న ఫోటోలు రెగ్యులర్‌గా వస్తూనే ఉన్నాయి. అయితే రాశి ఖన్నా షేర్ చేసిన తాజా ఫోటోలు మాత్రం మరింత అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకట్టుకునే అందం తో రాశి ఖన్నా మెప్పించింది. రాశి ఖన్నా బాలీవుడ్‌లో బిజీగా ఉంటుంది. ది సబర్మతి రిపోర్ట్ సినిమాలో రాశి ఖన్నా నటించింది. బాలీవుడ్‌లో రాశి ఖన్నాకు ఆశించిన స్థాయిలో పాజిటివ్ రెస్పాన్స్ దక్కించుకోలేదు. యోధ సినిమాతో సైతం హీరోయిన్‌గా బాలీవుడ్‌లో రాశి ఖన్నా నటించింది. ఆ సినిమా కూడా రాశి ఖన్నాకు అంతగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. హిందీతో పాటు తమిళ్‌లో ఈ అమ్మడు పలు సినిమాల్లో నటించింది. ప్రస్తుతం తెలుగులో ఒక సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు తమిళ్‌లో ఒక సినిమాను చేస్తుంది. ఈ ఏడాదిలో రెండు సినిమాలతో రాశి ఖన్నా వచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాదిలో ఈ అమ్మడు తెలుగులో కనీసం రెండు మూడు సినిమాలు అయినా చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.



## రంభ రీ ఎంట్రీ ఇస్తుందా? నిర్మాత గానా? నటి గానా?



టాలీవుడ్ నటి రంభ గురించి అందరికీ తెలిసిందే. తన అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని హీరోయిన్స్ లిస్ట్ లో ఆమె పేరు కచ్చితంగా ఉంటుంది. 32 ఏళ్ల క్రితం మలయాళ చిత్రం సర్గం ద్వారా హీరోయిన్ గా కెరీర్ స్టార్ట్ చేసిన రంభ.. అదే ఏడాది తెలుగు సినీ ఇండస్ట్రీలోకి వచ్చేసింది. ఆ ఒకటి అడక్కు అంటూ డెబ్యూ మూవీతో మంచి హిట్ అందుకున్న బ్యూటీ.. అందులో ఆమె పేరు రంభ కావడంతో అదే స్థిరపడిపోయింది. ఒరిజినల్ పేరు మాత్రం విజయలక్ష్మి. అప్పట్లో దాదాపు అందరు టాప్ హీరోలతో ఆడిపాడింది. బాలీవుడ్ లో కూడా సందడి చేసింది. కోలీవుడ్ లో ప్రత్యేక గుర్తింపు ఆమె సొంతం. కన్నడం, మలయాళం, బెంగాలీ, బోజ్‌పురి భాషల్లో కూడా సినిమాలు చేసిన రంభ.. అప్పట్లో స్టార్ హీరోయిన్ గా ఓ రేంజ్ లో ఇండస్ట్రీని ఏలింది. రెండు దశాబ్దాలకు పైగా అగ్ర కథానాయకిగా రాణించింది. 100కు పైగా చిత్రాల్లో నటించిన రంభ.. 2010లో కెనడాకు చెందిన ఇంద్రకుమార్ పద్మనాథన్ అనే పారిశ్రామిక వేత్తను వివాహం చేసుకుంది. ప్రస్తుతం వారిద్దరికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. పెళ్లి తర్వాత పలు సినిమాల్లో కనిపించిన అమ్మడు.. మెల్లగా యాక్టింగ్ కు దూరమైంది. రీసెంట్ గా సెకెండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన ఆమె.. ఓ టీవీ షోలో జడ్జ్ గా కనిపించి సందడి చేసింది. ఇప్పుడు మళ్లీ సినిమాలపై ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే నటి గానా లేక నిర్మాతగా అనేది ఆమె ఇంకా ఫిక్స్ అవ్వలేదని సమాచారం. నిజానికి.. త్రీ రోజెస్ అనే సినిమాను ఇప్పటికే నిర్మించింది రంభ. కానీ ఆ సినిమా అనుకున్న స్థాయిలో మెప్పించలేకపోయింది. అదే సమయంలో ఆమె నిర్మాతగా వ్యవహరిస్తే.. కొందరు దర్శకులు సినిమాలు తెరకెక్కించాలని ఎదురుచూస్తున్నారట. కానీ ఆమె ఇంకా సందిగ్ధంలో ఉన్నారని టాక్. అదే సమయంలో రంభ లేటెస్ట్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో నటిగా సెకెండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయండి మేడమ్ అంటూ అనేక మంది నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. వెయిటింగ్ ఫర్ అప్డేట్స్ అంటూ సందడి చేస్తున్నారు. మరి రంభ ఏం చేస్తారో వేచి చూడాలి.






## అందాల పాయల్ స్పెషల్ షో

ఆర్ఎక్స్ 100 సినిమాతో టాలీవుడ్‌లో జెండా పాతిన ముద్దుగుమ్మ పాయల్ రాజ్‌పూత్ ఆ తర్వాత పలు సూపర్ హిట్ సినిమాల్లో హీరోయిన్‌గా నటించడంతో పాటు, పలు సినిమాల్లో ఐటెం సాంగ్‌ను చేయడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. అయితే ఈ యంగ్ బ్యూటీ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకోవడంలో విఫలం అయింది. ఆర్ఎక్స్ 100 సినిమాలో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించడం ద్వారా ఈ అమ్మడి నటన ప్రతిభ ఏంటో అందరికీ తెలిసింది. సాధారణంగా హీరోయిన్స్ అందంతో గుర్తింపు దక్కించుకుంటారు. కానీ పాయల్ రాజ్‌పూత్ మాత్రం తన నటనతోనూ మంచి గుర్తింపు దక్కించుకుంది. కానీ ఆ గుర్తింపు కెరీర్‌కి అంతగా హెల్ప్ అవ్వడం లేదు అని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలకు పరిమితం అయిన పాయల్ రాజ్ పూత్ నుంచి ఆమె అభిమానులు కమర్షియల్ సినిమాలను ఆశిస్తున్నారు. కానీ ఆమెకు మాత్రం అలాంటి అవకాశాలు దక్కడం లేదు. ముందు ముందు అయినా పాయల్ కి స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కుతాయా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడికి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హీరోయిన్‌గా స్టార్‌డం దక్కించుకోక పోయినా, స్టార్ హీరోయిన్స్ రేంజ్‌లో ఇన్‌స్టాగ్రామ్‌లో 4.2 మిలియన్ ఫాలోవర్స్‌ను దక్కించుకుంది. సోషల్ మీడియాలో ఈమె ఫాలోయింగ్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అనడంలో సందేహం లేదు. రెగ్యులర్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు మరోసారి ఈమె ఫాలోవర్స్, ఫ్యాన్స్‌కి కిక్ ఇచ్చే విధంగా ఉన్నాయి. వాతావరణం బాగున్నప్పుడు, మీరు కొన్ని ఫోటోలు తీయడానికి మిమ్మల్ని మీరు ప్రేరేపించుకుంటారు... అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అందమైన ఫోటోలను షేర్ చేసింది. అందమైన ఫోటోలను తీయించుకోవడంలో పాయల్‌కి ప్రేరణ ఉన్నట్లుగానే, ఆమె ఫోటోలను చూడటం వల్ల అభిమానులకు, ఆమె ఫాలోవర్స్‌కి కచ్చితంగా పాజిటివ్ ఎనర్జి అనేది వస్తుంది అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాజా ఫోటోల్లో ఈ అమ్మడి అందం అందరిని ఆకర్షిస్తుంది. సింపుల్ అండ్ స్వీట్ లుక్‌లో థైస్ అందాలను చూపిస్తూ, క్లీ వేజ్ షో తో పాయల్ రాజ్‌పూత్ ఎప్పటిలాగే ఫాలోవర్స్‌ను చూపు తిప్పనివ్వడం లేదు. సాధారణంగానే పాయల్ ఫోటోలు షేర్ చేస్తూ చూపు తిప్పడం కాస్త కష్టమే. అలాంటిది ఇలా స్కిన్ షో చేస్తే, స్పెషల్ షో చేస్తే ఇక ఆగుతారా అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పాయల్ అందానికి ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే. ఇంతటి అందానికి ఇండస్ట్రీలో దక్కిన గుర్తింపు చాలా తక్కువ అని, పాయల్ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అంటూ అభిమానులతో పాటు అంతా కూడా కామెంట్ చేస్తున్నారు. నెట్టింట ఈమె ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తూ, ఈమె అందం గురించి చర్చించుకుంటున్నారు. ముందు ముందు అయినా పాయల్ ఇండస్ట్రీలో బిజీ స్టార్ కావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.



Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,epaper. www.prabhatha suryaa.com. Email. Prabhata surya @gmail.com.Rni TGTEL/25/A0784.